AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




twitter aashithanews | akshithatelugudaily

సోమవారం, డిసెంబర్ 08, 2025 | సంపుటి : 16 సంచిక : 20 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్






TELANGANA RISING GLOBAL SUMMIT

# ఊహలకందని విజన్‌కు ప్రాణం



గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ

గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

గ్లోబల్ సమ్మిట్‌కు డిజిటల్ తెరలు

నిన్నటి వరకు ఒక లెక్క...

గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

యువతకు కొలువులు

రైతులకు దన్ను మహిళలకు భరోసా

చదువు బతుకు దెరువుకు బ్రహ్మాస్త్రం

సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా ఈనెల 8,9 తేదీల్లో జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలి వస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీలో ట్రంప్ ఎవెన్యూ, గూగుల్ స్ట్రీట్

అంతర్జాతీయ టెక్ కంపెనీల పేర్లపై రోడ్లు

ఫ్యూచర్ సిటీ ప్రధాన రోడ్డుకు రతన్ టాటా పేరు

రేవంత్ విజన్ అంతర్జాతీయ ఖ్యాతి

సీఎం రేవంత్ రెడ్డి వినూత్న ప్రతిపాదన



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వినూత్న ప్రతిపాదనతో ముందుకు వచ్చారు. ఇప్పటికే అంతర్జాతీయ ఖ్యాతి గడించిన హైదరాబాద్ కు మరింతగా గ్లోబల్ మ్యాప్ లో చోటు కల్పించేలా సీఎం సంకల్పించారు. అందుకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు, కంపెనీల మిగతా 2లో..

## 'వ్యూహాత్మక వివేకం'

రాజ్‌నాథ్ సింగ్



లేహ్: పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా గత మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సంయమనంతో కూడిన ప్రవర్తనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మెచ్చుకున్నారు. ఆదివారం లేహ్(లడఖ్)లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆపరేషన్ సింధూర్' సమయంలో దళాలకు.. దాడులను మరింత తీవ్రతరం చేయగలిగే శక్తి ఉన్నప్పటికీ, వారు ఉద్రిక్తతలను పెంచకుండా, ఉగ్రవాద ముప్పును సమర్థవంతంగా తటస్థీకరిస్తూ మిగతా 2లో..

## ప్రపంచ ఉన్నత నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ

గ్లోబల్ సమ్మిట్‌తో మారనున్న దిశ దశ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ తో తెలంగాణ రాష్ట్రం దిశ దిశ మారుతుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీర్ ఖాన్ పేట్ లో జరుగుతున్న సమ్మిట్ ఏర్పాట్లను క్షుణ్ణంగా మిగతా 2లో..

## కిషన్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకో?

వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : బీజేపీ చేపట్టిన మహాధర్నాపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ విషయమై మాట్లాడే అర్హత బీజేపీకి, ముఖ్యంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రానికి కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల మెప్పు పొందిందని మిగతా 2లో..

రైజింగ్ తెలంగాణ కాదు..

## అవినీతి తెలంగాణ

ఎంపీ లక్ష్మణ్




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై బీజేపీ నేతలు నిప్పులు చెరిగారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో.. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని మిగతా 2లో..

ఇండిగో ప్రయాణికులకు

## రూ.610 కోట్లు రీఫండ్..




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు స్వల్ప ఊరట లభించింది. టికెట్ల సొమ్ము రూ.610 కోట్లను ఇండిగో రీఫండ్ చేసింది. అలాగే, 3000 లగేజీ బ్యాగులను ఇప్పటి వరకు ప్యాసింజర్లకు అందించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటించింది. అయితే, సాధారణంగా రోజుకు 2,300కి పైగా విమానాలు నడిపే ఇండిగో, శనివారం నాడు 1,500కి పైగా ఫ్లైట్లు నడిపినట్లు పేర్కొనింది. ఇక, ఈ సంఖ్యను ఈరోజు సుమారు 1,650కు పెంచుతూ, తమ 138 గమ్యస్థానాల్లో 135 ట్రిపులను పునరుద్ధరించినట్లు తెలిపింది. ఇక, ఇండిగో మిగతా 2లో..

## 9న 'విజయ్ దివస్'

రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్

కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన మిగతా 2లో..

## క్రీడా స్ఫూర్తి తెలంగాణ కీర్తి

మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్

ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత

అభిమానులకు ప్రత్యేక సూచనలు

'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీ ?

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న మిగతా 2లో..



ఆపరేషన్ సక్సెస్

## పేషెంట్ డెడ్

స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...

ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

స్పీకర్‌కు హరీశ్ రావు లేఖ



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## కిషన్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకో?

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే స్పష్టమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రజల్లో నమ్మకం కోల్పోయిన బీజేపీ నేతలు ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీజేపీ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కించుకోలేని స్థితిలో ఉందని, అలాంటి పరిస్థితిలో ఉన్న కిషన్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం గర్వంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనుందని, ప్రజల మద్దతుతో ప్రజల ముందే గర్వంగా నిలబడుతున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకాల వల్ల రూ. 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అయినప్పటికీ ఒకవైపు అప్పులపై వడ్డీలు చెల్లిస్తూనే, మరోవైపు ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ రాబోయే మూడేళ్లలో తప్పకుండా నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో పాటు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## 'వ్యూహాత్మక వివేకం'

(మొదటి పేజీ తరువాయి)

సంయమనాన్ని ఎంచుకున్నారన్నారు. ఈ విధంగా వారు శౌర్యం, వ్యూహాత్మక వివేకం రెండింటినీ ప్రదర్శించారని సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ దళాలు, పౌర పరిపాలన, సరిహద్దు ప్రాంతాలలో.. ముఖ్యంగా లడఖ్‌లోని పౌరుల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకమని, ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుందన్నారు. ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలని ఆయన ఉద్ఘాటించారు.

ఆపరేషన్ సిందూర్ విజయానికి సరిహద్దు ప్రాంతాలలో మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు కూడా ఒక కారణమని రక్షణ మంత్రి తెలిపారు. కనెక్టివిటీ రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రియల్-టైమ్ నిఘా, ఉపగ్రహ మద్దతు, పటిష్ఠ భద్రతకు వెన్నెముకగా ఉండే లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లు ఆపరేషన్ సింధూర్‌ను సక్సెస్ చేశాయన్నారు. లడఖ్‌లో సహా సరిహద్దు ప్రాంతాలలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేయడం అనేది సైనిక కార్యకలాపాలకు మాత్రమే కాకుండా, పౌర జీవితానికి, ఆర్థిక వృద్ధికి కూడా మద్దతునిస్తుందని అన్నారు.

## 9న 'విజయ్ దివస్'

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, భీకరమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## క్రీడా స్ఫూర్తి తెలంగాణ కీర్తి

(మొదటి పేజీ తరువాయి)

సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీవీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రత ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

## తరలి రానున్న దిగ్గజాలు

**గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం**

**అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లులి**

**భారీగా పెట్టుబడులకు ఆహ్వానం**

**44కు పైగా దేశాల ప్రతినిధులు**

**నేటి మధ్నాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్ కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుతంగా ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తి చేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. విశ్వవాప్తంగా పేరెన్నికగల కంపెనీల నుంచి యాజమాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలివస్తున్నారు. నేటి మధ్నాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా సమ్మిట్ ను ప్రారంభిస్తారు. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు ప్రారంభవేడుకకు హాజరవుతున్నారు. సమ్మిట్ లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా, తదితరులు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వంవైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఆహుతులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. వచ్చిన అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్దంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీ తో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, 3డి ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్ లో ఎల్ఈడీ స్క్రీన్స్ తో ఈ విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరికీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్ శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్ లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్ ను కూడా అతిథులకు అందించనున్నారు.

# ఊహలకందని విజన్‌కు ప్రాణం

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు.






ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు.

"గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, తెలంగాణ రైజింగ్ ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు...తెలంగాణ రైజింగ్ 'కు తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

## రైజింగ్ తెలంగాణ కాదు..
# అవినీతి తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

హామీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన.. వంచన పాలన తప్పితే మరొకటి కాదని మండిపడ్డారు.

రేవంత్ పాలన 420 అని.. ఆయనది ఫేక్ పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలతో రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను వంచించారని విమర్శించారు. ఈ హామీలపై తెలంగాణ ప్రజలతోపాటు బీజేపీ సైతం ప్రశ్నిస్తోందని స్పష్టం చేశారు. ప్రశ్నిస్తున్న సమాజానికి సమాధానం చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సూచించారు. రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధితోపాటు నిజాయితీ ఉంటే ఒక్కొక్క ప్రశ్నకు జవాబు చెప్పాలన్నారు. మోసం చేయడం.. ప్రజల దృష్టిని మళ్లించడం సీఎం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని ఎంపీ లక్ష్మణ్ అభివర్ణించారు. రైజింగ్ తెలంగాణ అంటే ఏమిటో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. రైజింగ్ తెలంగాణ.. డ్రగ్స్ కల్చర్‌గా మారిపోయిందని, రైజింగ్ తెలంగాణలో గన్ కల్చర్ పెరిగిపోయిందంటూ ఆరోపించారు. పట్టపగలే పోలీసులను కాల్చి పడేస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. పోలీసులకే దిక్కు లేదు, లా అండ్ ఆర్డర్ కుప్పకూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గన్, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్, ల్యాండ్ మాఫియా కల్చర్లలో రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. రైజింగ్ తెలంగాణ కాదు ఇది అవినీతి తెలంగాణ అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

రెండేళ్లలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుకోలేని భయాందోళనలో కంపెనీలు ఉన్నాయని వివరించారు. హైదరాబాద్ మహనగరం కాంక్రీట్ జంగల్‌గా మారిపోయిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు పాపాలుగా మారి ప్రజలను పీడిస్తున్నాయన్నారు. ఈ రెండేళ్లలో అంతకన్నా రెట్టింపు అప్పులు చేసి.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అప్పులు పుట్టడం లేదు, చెప్పులు ఎత్తుకు పోయేలా చూస్తున్నారని చెప్పిన రేవంత్.. నేడు గ్లోబల్ సమ్మిట్ పేరుతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామంటే నమ్ముతారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

రైజింగ్ తెలంగాణ, గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ స్కామ్ ల కోసమే తప్ప మరొకటి కాదన్నారు. రైజింగ్ పేరుతో హైదరాబాద్‌ను ఏం చేయబోతున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పరిశ్రమల పేరుతో భూములను కాజేస్తామంటే సహించేది లేదని.. అడుగడుగున అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వానికి కళ్లెం వేయాల్సిన అవసరం ఉందని.. లేకపోతే రాష్ట్రం లూటీ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన 420 హామీలపై ప్రజలు ప్రశ్నిస్తుంటే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పత్త లేరన్నారు. జాతీయ కులగణన ద్వారానే దేశంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడతాం.. వేటాడతాం.. విడిచి పెట్టేది లేదంటూ రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేవంత్ సర్కార్‌ను అడుగడుగునా నిలదీసేందుకు సంసిద్ధం కావాలని ప్రజలకు లక్ష్మణ్ పిలుపు నిచ్చారు.

కాంగ్రెస్‌ను గద్దె దించే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో ఒక గ్యారంటీ కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇంత వరకు ఎందుకు విడుదల చేయలేదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో మాఫియా చేతిలో ల్యాండ్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యులకు మిగిలేది శూన్యమన్నారు. మత రాజకీయాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి మూడు కోట్ల మంది దేవుళ్లు ఉంటే.. కాంగ్రెస్ పార్టీకి ముగ్గురే దేవుళ్లని.. వారే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలంటూ వ్యంగ్యంగా వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫ్యూచర్ సిటీలో ట్రంప్ ఎవెన్యూ, గూగుల్ స్ట్రీట్

(మొదటి పేజీ తరువాయి)

పేర్లను హైదరాబాద్ లో ప్రధాన రహదారులకు పెట్టాలని నిర్ణయించారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాలను నుంచి ప్రారంభమై ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీని అనుసంధానం చేసే 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించింది. రావిర్యాల ఇంటర్‌చేంజ్‌కు ఇప్పటికే "టాటా ఇంటర్‌చేంజ్" అని పేరు పెట్టారు.

**యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు డోనాల్డ్ ట్రంప్ ఎవెన్యూగా నామకరణం**

అలాగే ప్రపంచంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ ముందు నుంచే వెళ్లే ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ" అని నామకరణం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ నిర్ణయంపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి ప్రభుత్వం లేఖ రాయనుంది.

**మరిన్ని ప్రధాన రహదారులకు గ్లోబల్ దిగ్గజ కంపెనీల పేర్లు**

ఢిల్లీలో ఇటీవల జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లోని ముఖ్య రహదారులకు ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల పేర్లు పెట్టాలన్న దృష్టిలో భాగంగా మరిన్ని ప్రతిపాదనలు ఉన్నాయి. గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సేవలను గుర్తిస్తూ ఒక ముఖ్య రహదారిని "గూగుల్ స్ట్రీట్" అని ప్రకటించేందుకు ప్రణాళిక. మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావితవ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రహదారులకు పెట్టడం ద్వారా వారికి సముచిత గౌరవం ఇవ్వటంతో పాటు, హైదరాబాద్ కు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని సీఎం భావిస్తున్నారు. అలాగే ఆ రోడ్లపై ప్రయాణించి వారికి కూడా స్ఫూర్తిమంతంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదన చేశారు.

# కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే...

**రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన**

**ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు.

నిరుద్యోగ భృతి రూ.4 వేలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద

## ప్రపంచ ఉన్నత నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ



(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ ప్రపంచ స్థాయి సమ్మేళనంతో ప్రపంచ నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ చేరుతుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రెండేళ్ల పాలన, 2047 లక్ష్యంగా సాగుతున్న ప్రణాళికలు తదితరాలకు ఊతమిచ్చే విధంగా పెట్టుబడులు రానున్నాయని అన్నారు ఇప్పటికే దేశ విదేశాలకు చెందిన 150 మంది అత్యంత ప్రముఖులు ఈ సమ్మిట్ లో పాల్గొనబోతున్నారని చెప్పారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మేళనం కోసం విశేష రీతిలో ఏర్పాట్లు జరిగాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఇండిగో ప్రయాణికులకు రూ.610 కోట్లు రీఫండ్..




(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ పీటర్ ఎల్బర్స్ మాట్లాడుతూ.. ఇండిగో సంస్థ యొక్క ఆన్-టైం పని తీరు మెరుగు పడిందన్నారు. గత వారం రోజుల్లో జరిగిన భారీ విమాన రద్దులు, ఆలస్యానికి ప్రయాణికులకు క్షమాపణలు చెబుతున్నాను అన్నారు. అలాగే, ఎయిర్‌పోర్టులకు వచ్చి ఇబ్బందులు పడకుండా ఉండటానికే చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని వివరణ ఇచ్చారు. విమాన రద్దుల వల్ల ప్రయాణికులపై భారం పడినా, నెట్‌వర్క్‌ను రీబుట్ చేసి మరింత ప్రణాళికాబద్ధంగా నడపడానికి ఇది సహాయపడిందని చెప్పారు. అయితే, డిసెంబర్ 10వ తేదీ నాటికి తమ మొత్తం నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో స్థిరపడుతుందని అంచనా వేస్తోంది. విమాన రద్దులు, ఆలస్యాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు సేవలను వేగంగా పునరుద్ధరించేందుకు ఇండిగో ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు.

## ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్

(మొదటి పేజీ తరువాయి)

విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)నుఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు.

గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభ వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌తోనే పంచాయతీల ప్రగతి

**బర్రె జహంగీర్**

**ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో నందనం గ్రామ పంచాయతీ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం**



**భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్, వార్డ్ సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ఎన్నికల సమన్వయకర్త కోరారు. ఆదివారం కాంగ్రెస్



పార్టీ బలపర్చిన నందనం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్ కీ మద్దతుగా నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు, భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈ రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎటువంటి పక్షపాతం చూపకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశారని చెప్పారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే భువనగిరి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నందనం గ్రామ పంచాయతీ భవిష్యత్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగి, ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకొండాపురం చంద్రమౌళి గ్రామ శాఖ అధ్యక్షులు, కొండాపురం ప్రసాద్, కొండాపురం బాలరాజ్, మట్ట సైదులు, కల్లెం నరేష్, పార్వతమ్మ, సింగిరెడ్డి పెంటా రెడ్డి, సైదులు సమన్వయకర్త పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన కర్తవ్యం

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని రహీంఖాన్ పేట గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్,బిజెపి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి సుదగాని కళావతి లింగయ్య గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు,అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నన్ను గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచిగా గెలిపిస్తే.రహీంఖాన్ పేట సెంటర్ నుండి స్టేజి వరకు బీటీ రోడ్డు నిర్మాణం..పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు పూర్తి చేస్తాను, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పై ప్రత్యేక చర్యలు,మహిళా సంఘానికి నూతన భవనం నిర్మాణం,ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం,ప్రజలందరి సహకారంతో బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహిస్తాను,పశువుల ఆసుపత్రి నిర్మాణానికి కృషి..స్మశాన వాటికలో బోరు సదుపాయం..అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన కర్తవ్యం అని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు,దుంప పరుశరాములు,కర్రే ఐలయ్య, కంభంపాటి సోమరాజ్, మెరుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు,

## ఉంగరం గుర్తు పై ఓటు వేయండి.. సుంకిశాల అభివృద్ధికి పాటుపడండి..

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్**



**వలిగొండ అక్షిత న్యూస్:**

భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సేవ చేసే నాయకుడిగా నేను ముందుకు వస్తున్నాను మీరు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి, గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తిని గెలిపించాలని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసినప్పుడు గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసమో మీ అందరికీ తెలుసు అని,అప్పుడప్పుడు వచ్చి ఐదు పదివేలు ఇచ్చే వారి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి చేసే నాయకుల్ని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లను సైతం గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ ఈతాప రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న 'విజయ్ దివాస్'

**గోషామహల్ అన్ని డివిజన్లలో సంబరాలు**

**ఆర్ వి మహేందర్ కుమార్**

**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో చారిత్రాత్మకమైన డిసెంబర్ 9వ తేదీని పురస్కరించుకుని 'విజయ్ దివాస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.వి. మహేందర్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, గోషామహల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు మరియు కోరపొర్టర్లు తమ తమ డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. చేయవలసిన కార్యక్రమాలు: జెండా ఆవిష్కరణ: ప్రతి డివిజన్ కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేయాలి. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలి. విజయ సంకేతం: ప్రధాన కూడళ్లలో విజయానికి సూచికగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేయాలి.

## పూసుకుపల్లి పార్ట్ 2 ఇసుక రీచ్‌లో గుత్తేదారు వసూళ్ల పర్వం



**మహాదేవపూర్, అక్షిత ప్రతినిధి:**

ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతో పూసుకుపల్లి పార్ట్ 2 ఇసుక రీచ్ లో స్వయంగా గుత్తేదారు లోడింగ్ చార్జీలు వసూలు చేయడంతో లారీ డ్రైవర్లు వ్యాకులత చెందుతున్నారు. దీంతో పూసుకుపల్లి పార్ట్ 2 రీచ్ లో అక్రమ వసూళ్ల పర్వం ఆగడం లేదు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక రీచ్ లలో జరిగే అక్రమాలను అరికట్టాలనే ఆశయం నీరుగారి పోతోంది.ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు అక్రమ ఇసుక రవాణాపై తీసుకున్న చర్యలు సఫలీకృతం అవ్వడం ఏమో కానీ...ఇసుక రీచ్ లలో జరిగే లోడింగ్ చార్జీల వసూళ్లను మాత్రం అరికట్టలేకపోతున్నాయి. దీంతో ఇసుక రీచ్ లలో గుత్తేదారులు కొత్త పుంతలు తొక్కుతూ ఇసుక రీచ్ వద్దకు లోడింగ్ కోసం వచ్చిన ఒక్కో లారీకి లోడింగ్ చార్జీల పేరుతో 2500, 3000రూపాయలు స్వయంగా గుత్తేదారులే రీచ్ వద్ద వసూలు చేయడం విస్మయానికి గురిచేస్తుంది. అంతేకాకుండా పూసుకుపల్లి పార్ట్ 2 రీచ్ లో లోడింగ్ కోసం ఎక్కువ లారీలు రావడానికి పరిమితికి మించి ఇసుకను అదనంగా వేసి పంపిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదంతా సాక్షాత్తు టీజీఎండిసి సిబ్బంది కళ్లెదుటే జరుగుతున్నప్పటికీ... ఆపేవారు లేక పోవడంతో ఇసుక రీచ్ లో గుత్తేదారులు ఆడింది ఆట పాడింది పాట గా వసూళ్ల పర్వం కొనసాగుతున్నది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడటం ఏమో కానీ, సామాన్యుడి జేబుకి మాత్రం చిల్లు పడడం తప్పడం లేదు. ఇదేంటని ప్రశ్నించిన వారికి ఉన్నతాధికారుల ఇష్టానుసారమే వసూళ్లు చేయడం జరుగుతుందని గుత్తేదారులు చెప్పడం కొసమెరుపు అనే చెప్పాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వసూళ్లకు పాల్పడుతున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నాయకురాలిగా కాదు.. సేవకురాలిగా ఉంటా..

**ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్న సూది అనూష రాజశేఖర్ రెడ్డి**

**వలిగొండ అక్షిత న్యూస్:**



గ్రామానికి సేవ చేయడానికి నాయకురాలిగా కాదు సేవకురాలిగా ఉంటానని ముద్దాపురం గ్రామ స్వతంత్ర అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ సర్పంచ్ రెబల్ అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి కి కత్తెర గుర్తు రావడం జరిగింది ఆదివారం శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా కర్తవ్యం అని కీర్తిశేషులు మా మామ సూది నర్సిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం ఆయన పరితపించేవాడని గ్రామ సర్పంచ్ గా గెలుపొంది గ్రామానికి సేవ చేయాలనే సంకల్పం ఉండేదని ఈ ఎన్నికల్లో ముద్దాపురం గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే మా మామ ఆశయం కోసం నిస్వార్థంగా సేవ చేస్తానని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు ముద్దాపురం గ్రామ ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాన్ని అభివృద్ధి చేసినవారికి మరోసారి అవకాశం ఇవ్వండి

**అభ్యర్థి మద్దెల మంజుల**



**వలిగొండ అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల నాగరాజు కు కత్తెర గుర్తు రావడం జరిగింది ఆదివారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి కత్తెర గుర్తుకు ఓటు వేసి మరొకసారి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని కేర్చి పల్లి గ్రామ ఓటర్లను ఆమె కోరారు.

## విద్యావంతునికి అవకాశం ఇద్దాం.. పులిగిల్ల భవితకు బాటలు వేద్దాం

**వలిగొండ /అక్షిత న్యూస్:**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉన్నత విద్యావంతునికి అవకాశం ఇచ్చి పులిగిల్ల ప్రఖ్యాతికి బాటలు వేద్దాం అని స్వతంత్ర అభ్యర్థి బండారి స్వప్న రాములు అన్నారు. ఆదివారం రోజున ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి చదువుకున్న ఉన్నతమైన నాయకుడికి ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అందుకోసం ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటుని వేయాలని వారు కోరారు. రాజకీయ అనుభవం లేని వ్యక్తులకు ఓటు వేసి తన ఓటు బ్యాంకును వృధా చేసుకోవద్దని తెలిపారు. మీ ఆశీర్వాదంతో గెలిపించినట్లయితే మొట్టమొదటగా గ్రామాన్ని కోతుల బెడదనుండి పరిష్కారం చూపే మార్గాన్ని ఎంచుకుంటామని వారు తెలియజేశారు. అంతేగాక గ్రామ సమస్యలే నా సమస్యలుగా పరిగణించి వాటి పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.

## శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కొలాన్ గూడా గ్రామంలో శ్రీనివాస్ మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు. వారికి తోచిన సహాయంగా కుటుంబానికి అండగా 60 వేల రూపాయలని ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. అంతేకాకుండా కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గోరికల బీరప్ప ,కిరణ్ ప్రతాప్, అక్తర్, సుగ్నాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపీనాథ్ గౌడ్, మహిపాల్, సుగుణకా రెడ్డి, భూషణ్, నరేంద్ర, శ్రీనివాస్, బాబు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జొన్నలగడ్డ ఇంటింటి ప్రచారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తుకే అమూల్యమైన ఓటు వేయాలని యాద్గారుపల్లి గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో హరిజనవాడలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించినారని వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో 5 ఎకరాల స్థలంలో 150 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినారని వారన్నారు. ఇప్పుడు 80 ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వచ్చాయని రేషన్ కార్డులు వచ్చినాయని సన్న బియ్యం వస్తున్నాయన్నారు. సిపిఐ, సిపిఎంలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తు మిత్రపక్షాల అభ్యర్థులు 12 వార్డులలో 12 మంది అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అప్పనబోయిన వెంకటయ్య, కన్నెకంటి రామకృష్ణ, వస్కుల గోపి, ముడుసు పుల్లయ్య, బంటు రామస్వామి, బంటు రామచంద్రు, కొండేటి సోమరాజు, దేవరకొండ చంద్రమౌళి, ఎడ్ల సురేషు వస్కుల సురేష్, లింగంపల్లి నరసింహ, వి.పరమేష్, రాములు, జనార్ధన్, సైదులు, సైదమ్మ, నాగమణి, ఎల్లమ్మ, పున్నమ్మ, రేణుక, భద్రమ్మ, మరియమ్మ పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**బీసు చందర్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు**

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సమావేశంలో పత్రికా ముఖంగా మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని..ఈ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అమలు చేసింది ఏదీ లేదని అన్నారు,కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోకుండా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఓటర్లను కోరారు..బరిలో నిలబడ్డ అభ్యర్థులు బీసు ధనలక్ష్మి ఆత్మకూర్ ఎం, కొంగరి యాదగిరి కప్రాయిపెల్లి, కోడిమాల నర్మదా కొరటికల్,గడ్డం ముత్తమ్మ కూరెళ్ళ,ఎర్ర సోమిరెడ్డి లింగరాజు పల్లి,నిమ్మల హేమలత మురిపిరాల, సుంకరి మంజుల పల్లెపాడు, నోముల వెంకటమ్మ పల్లెర్ల, లగ్గాని అనిత పారుపల్లి, ఘనగాని మాధవి పోతిరెడ్డిపల్లి,ఎరుకల యతీశ్వర్ రాఘవపురం, సుదగాని కళావతి రహీంఖాన్ పేట,అన్నెబోయిన పరుశరాములు సారగండ్ల గూడెం,సప్పిడి ఝాన్సీ సింగారం, బండ నరసయ్య టి రేపాక, సంఘపాక శ్రీ వాణి, ప్రతి గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్ అభ్యర్థులను,వార్డు మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై బాగా ఆలోచించి.మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి,మండల మాజీ అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, మాజీ జెడ్పిటిసి పూర్ణచందన్ రాజు,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,పంజాల వెంకటేశం,కోరే బిక్షపతి,కాలే మల్లేష్,బూడిద రాములు,కోడిమాల యాదగిరి,గడ్డం దశరథ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న, మహిళా అధ్యక్షురాలు అరుణ ఉపేందర్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షుడు అజీముద్దీన్, యువజన అధ్యక్షుడు శంతన్ రాజు,విద్యార్థి విభాగం అధ్యక్షుడు సుంచు నాగరాజు, టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,అబ్బ సాయిలు విజయ్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రైవేట్ పాఠశాలల సంఘ నూతన కార్యవర్గం

# డివిజన్ అధ్యక్షులుగా మరోసారి పసుపులేటి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సత్తుపల్లి డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనం లో జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా పసుపులేటి నాగేశ్వరరావు ( విశ్వశాంతి విద్యాలయం) మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలకొల్లు శ్రీనివాసరావు ( శాంతినికేతన్ స్కూల్), గొబ్బూరి నాగరాజు ( శ్రీ సత్య సాయి విద్యానికేతన్), కార్యదర్శిగా ఈశ్వర్ (లక్ష్యా స్కూల్), కోశాధికారిగా చీకటి శ్రీనివాసరావు (గీతాంజలి స్కూల్), సంయుక్త కార్యదర్శులుగా ఎదుళ్ల మురళీకృష్ణ ( చైతన్య స్కూల్), జుజ్జూరి చెన్నారావు ( సరస్వతి స్కూల్), గౌరవ అధ్యక్షులుగా లక్కినేని ప్రసాద్ ( ప్రతిభా స్కూల్),గౌరవ సలహాదారులుగా మందపాటి ప్రభాకర్ రెడ్డి ( కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్), కృష్ణారావు ( సెంచరీ స్కూల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు ఇస్మాయిల్, లక్కినేని ప్రసాద్ ఎన్నిక నిర్వహించారు. సత్తుపల్లి, వేంసూరు ,పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# ఆదానీ ఇంధనం !

ఇంధన ఉత్పత్తి అంతా ఆదానీ పవర్ కే కట్టబెట్టింది. రానున్న మూడేళ్లలో 42 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించే లక్ష్యంగా ముందుకెళ్తోంది. కార్పొరేట్లకే కేంద్ర ఇంధనం 2025, ఆగస్టులో కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఒక ఉత్తర్వు జారీ చేసింది. వాస్తవానికి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు కాలుష్యాన్ని ఆయా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎఫ్‌జీడీ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్లను నెలకొల్పుతారు. అయితే, కాలుష్యాన్ని నివారించే ఎఫ్‌జీడీ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ల ఏర్పాటు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో జారీచేసిన ఉత్తర్వుల్లో మినహాయింపును కల్పించింది. దీని ద్వారా వారు దేశంలోని డిస్కంలకు రూ.5,34,813 కోట్లు ఆదా అవుతాయని సదరు ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొన్నది. రాజ్‌కుమార్ సింగ్.. 1975 బ్యాచ్ ఇండియన్ సర్వీసెస్ మాజీ అధికారి. ఆయన ఎన్డీయే ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఇంధన శాఖామంత్రిగా పనిచేశారు. బీహార్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వం అదానీ పవర్ లిమిటెడ్‌తో చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందం వల్ల ఆ రాష్ట్ర ఖజానాకు రూ.62 వేల కోట్ల నష్టం వాటిల్లనున్నదని సొంత పార్టీపైనే ఆయన ఆరోపణలు చేశారు. అంతే, ఆయనను బీజేపీ నుంచి ఆరేండ్ల పాటు బహిష్కరిస్తున్నట్టు గత నవంబర్ 15వ తేదీన ఓ ప్రధాన పత్రికలో వార్త అచ్చయింది. అయితే, బీహార్‌లోని భాగల్పూర్ జిల్లాలో రూ.30 వేల కోట్ల పెట్టుబడితో 2,400 మెగావాట్లు, మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీలో 1,600 మెగావాట్లు, రాజస్థాన్‌లోని కవాయ్ ప్రాంతంలో 1,600 మెగావాట్లు, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్, కోర్బాల్లో 2,920 మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ విద్యుత్ కేంద్రాలను అదానీ పవర్ లిమిటెడ్ రాబోయే మూడు నుంచి ఐదేండ్లలో నెలకొల్పనున్నట్టు సమాచారం. మొత్తమ్మీద అదానీ పవర్ 2031-32 వరకు దేశవ్యాప్తంగా 42 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించనున్నది.

పై మూడు విషయాలు వేర్వేరుగా కనిపిస్తున్నప్పటికీ, వీటి వెనుక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదంగా, కొన్ని ప్రైవేట్ శక్తులకు లాభం చేకూర్చేవిగా గోచరిస్తున్నాయి. అదానీ పవర్ లిమిటెడ్ భాగల్పూర్‌లోని పైరిపంటి వద్ద 800%శ3=% 2,400 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్తు ఉత్పత్తి యూనిట్లను నెలకొల్పుతున్నది. అందుకు గాను అక్కడి ప్రభుత్వం 1,050 ఎకరాల భూమిని ఒక్క రూపాయి నామమాత్రపు లీజు ధరకు అదానీ కంపెనీకి కట్టబెట్టారు. ఇదే అంశం ఆ రాష్ట్ర రాజకీయ సభల్లో చాలాచోట్ల ప్రస్తావనకు వచ్చింది. అంతేకాకుండా రూ.35,100 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న ఈ కేంద్రం ఉత్పత్తి చేసే విద్యుత్తును రాబోయే 25 ఏండ్లకు గాను బీహార్ ప్రభుత్వరంగ సంస్థలు కొనుగో లు చేస్తాయి. యూనిట్ ధర రూ.6.075గా అదానీతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ జరిగింది. అధిక ధరతో కొనుగోలు చేసే ఈ విద్యుత్తు వల్ల ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 25 ఏండ్లలో రూ.62 వేల కోట్ల నష్టం జరుగుతుందని మాజీ కేంద్ర మంత్రి రాజ్‌కుమార్ సింగ్ ఆరోపణ చేశారు. అందుకు గాను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆయనకు ఇచ్చిన బహుమానం ఆరేండ్ల పార్టీ బహిష్కరణ. ఇప్పటికే నిర్మాణం పూర్తికావచ్చిన థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఉత్పత్తి చేస్తున్న కేంద్రాలతో సహా నిర్మాణంలో ఉన్న యూనిట్లు కూడా తప్పనిసరిగా ఎఫ్‌జీడీ పరికరాలు ఫ్లూ గ్యాసెస్ డీసల్ఫరైజేషన్ పరికరాలు తప్పనిసరిగా బిగించవలసి ఉంటుందని కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ ఆదేశాలున్నా యి. వీటిని ఏర్పాటు చేసుకోవడానికి మెగావాట్‌కు రూ.కోటి నుంచి రూ.కోటి ఇరవై లక్షలు ఖర్చవుతుంది. ఇందులో భాగంగా 4,000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, కేటీపీఎస్ ఏడో దశ ప్లాంట్, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లకు ఎఫ్‌జీడీ యూనిట్లను బిగించడానికి అవసరమైన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. వైటీపీఎస్‌లోనే సుమారు రూ.5 వేల కోట్లు వెచ్చించడం జరుగుతున్నది. విద్యుత్తు కేంద్రాల నుంచి వెలువడే సల్ఫర్ డై ఆక్సైడ్ పరిమాణం దేశవ్యాప్తంగా చూసినప్పుడు నిబంధనలకు లోబడే ఉన్నాయని, గాలిలో వాటి పరిమాణం జాతీయ ప్రమాణాలు అయినటువంటి 80 మైక్రో గ్రాములు/ క్యూబిక్ మీటర్ కంటే తక్కువగానే ఉన్నందున ఎఫ్‌జీడీ పరికరాలను పెట్టాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో జారీచేసిన ఉత్తర్వులో పేర్కొన్నది. ఇదే ఉత్తర్వులో వేరియబుల్ టారిఫ్ చెల్లించకపోవడం వల్ల రూ.2,09,355 కోట్లు, మెయింటెనెన్స్ ఖర్చులు చెల్లించకపోవడం వల్ల రూ.2,06,085 కోట్లు వెరసి ఎఫ్‌జీడీ ప్రాజెక్టును స్క్రాప్ చేయడం ద్వారా రూ.4,15,440 కోట్లు ఆదా అవుతాయని కేంద్రం పేర్కొన్నది. ఎఫ్‌జీడీ ప్రాజెక్టులను బిగించకుండా ఉండటం వల్ల రూ.1,19,373 కోట్లు ఈ రకంగా మొత్తమ్మీద రూ.5,34,813 కోట్లు డిస్కంలకు ఆదా అవుతాయని చెప్పుకొచ్చింది.

గత దశాబ్దకాలంగా ఎంపిక చేయబడిన కొంతమంది ప్రైవేటు పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయం కూడా వివాదాస్పదంగా కనిపిస్తున్నది. ఈ నిర్ణయాన్ని ముందుగానే తీసుకున్నట్టయితే ప్రాజెక్టు విలువ మెగావాట్‌కు రూ.కోటి తగ్గడమే కాకుండా రూ.లక్షల కోట్లు ప్రజాధనం వృథా అయ్యేది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొదట ఎఫ్‌జీడీ యూనిట్లను విధిగా బిగించాలని నిబంధనలు విధించి, అనంతర కాలంలో మినహాయింపులు ఇవ్వడం వల్ల జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహించాలి. కాలుష్య పరిమాణం పరిమితులకు లోబడి ఉన్న విషయం కేంద్ర ప్రభుత్వానికి ముందుగా తెలియదనుకోవాలా? ఇప్పుడు ఆదా అవుతుందని చెప్తున్న రూ.లక్షల కోట్లు వాస్తవంగా నష్టం జరిగినట్లు కాదా? ఏదేమైనా వ్యక్తుల స్వలాభం కోసం వ్యవస్థలు పనిచేయడమే ప్రస్తుతం కొనసాగుతున్న అతిపెద్ద విషాదం. మోడీ సర్కార్ తో బంధం అదానీకి కలిసి వస్తున్నా ప్రభుత్వాలు నష్టాన్ని చవి చూడాల్సి వస్తుంది. నష్ట నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం తగురీతిలో వ్యవహరించాల్సి ఉంది.

ఇంధన ఉత్పత్తి అంతా ఆదానీ పవర్ కే కట్టబెట్టింది. రానున్న మూడేళ్లలో 42 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించే లక్ష్యంగా ముందుకెళ్తోంది. కార్పొరేట్లకే కేంద్ర ఇంధనం 2025, ఆగస్టులో కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఒక ఉత్తర్వు జారీ చేసింది. వాస్తవానికి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు కాలుష్యాన్ని ఆయా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎఫ్‌జీడీ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్లను నెలకొల్పుతారు. అయితే, కాలుష్యాన్ని నివారించే ఎఫ్‌జీడీ ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ల ఏర్పాటు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆగస్టులో జారీచేసిన ఉత్తర్వుల్లో మినహాయింపును కల్పించింది. దీని ద్వారా వారు దేశంలోని డిస్కంలకు రూ.5,34,813 కోట్లు ఆదా అవుతాయని సదరు ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొన్నది. రాజ్‌కుమార్ సింగ్.. 1975 బ్యాచ్ ఇండియన్ సర్వీసెస్ మాజీ అధికారి. ఆయన ఎన్డీయే ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఇంధన శాఖామంత్రిగా పనిచేశారు. బీహార్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వం అదానీ పవర్ లిమిటెడ్‌తో చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందం వల్ల ఆ రాష్ట్ర ఖజానాకు రూ.62 వేల కోట్ల నష్టం వాటిల్లనున్నదని సొంత పార్టీపైనే ఆయన ఆరోపణలు చేశారు.



## ధర్నాచౌక్ మహాధర్నకు తరలిన బిజెపి శ్రేణులు

**కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి:**



శేర్లింగంపల్లి నియోజకవర్గం 121వ డివిజన్, కూకటపల్లి పాపిరెడ్డి నగర్ బస్తీ దవాఖాన వద్ద నుండి ఇంద్రపార్క్ ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 121వ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఇంద్రపార్క్ ధర్నాచౌక్ వద్దకు బయలుదేరారు. ఈ సందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు 60 అబద్ధాలు రెండు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. మహిళలకు 2500, గ్యాస్ సిలిండర్‌ను 500కు, తులం బంగారం, పింఛన్ 4000 వంటి హామీలను నెరవేర్చలేని ప్రభుత్వం ప్రజలకు ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మురళీ,మహేందర్ రెడ్డి, కుమార్,రవికుమార్ యాదవ్, ప్రశాంత్,కవిత,రజిని,శ్రీకాంత్ యాదవ్,సంపత్, భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి,సునీల్,మహేష్,రవి శంకర్ మణి,తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ నుంచి సేవ వరకు అగ్నివీర్ జవాన్ల విజయయాత్రకు రాయిపల్లి కేంద్రం సాక్ష్యం



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం రాయిపల్లి గ్రామంలోని ఎస్బిఐ ఫౌండేషన్%–%భవిష్య భారత్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆర్మీ శిక్షణ పూర్తిచేసుకుని రెండు రోజుల క్రితం స్వగ్రామాలకు చేరుకున్న అగ్నివీర్ జవాన్లు సందర్శించారు. గత ఏడాది ఇదే కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన వీరు, ఉద్యోగం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు వారిని అభినందించి సన్మానం చేశారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

బీజేపీ ప్రభుత్వ ఓటు చోరీ కి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎల్లంపేట్ మున్సిపల్ డబిల్ పూర్ గ్రామంలో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పిలుపుతో ఎల్లంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఓట్ చోరీ కి వ్యతిరేకంగా యువతని చైతన్యం చేయడానికి ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాలలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థని నాశనం చేస్తున్న పలు అంశాలని విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల్ బీసీ సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సెల్ మునిగొండ శేఖర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీతో ఐఫోన్‌ని తిరిగి ఇచ్చిన సాదిక్

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:**

సోనియా అనే మహిళ తన ఫ్యామిలీతో హనుమకొండ నాయిమ్ నగర్ ఏరియాలో ఓ షాపింగ్ కొరకు బైక్ పై వెళుతూ తన బ్యాగుతో పాటు తన 60,000 వేలు గల ఐ ఫోన్ ని పోగొట్టుకోగా, రంగు బార్ దగ్గర పంచర్ షాప్ నడిపే సాదిక్ కు ఫోన్ దొరకగా. వెంటనే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సి ఐ శివకుమార్ సమక్షంలో అట్టి మహిళా కు అప్పగించిచారు. సాదిక్ నిజాయితీ కి పోలీసులు అభినందనలు తెలిపారు




## రైతులతో సమావేశం అయిన
# కల్వకుంట్ల కవిత

**ఇద్దరు సీఎంలు వచ్చినా లక్ష్మాపూర్ సమస్యలు పరిష్కారం కాలేదు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్మాపూర్ గ్రామంలో రైతులతో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. రైతుల తో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు వారి సమస్యలను కవిత దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కవిత మాట్లాడుతూ లక్ష్మాపూర్ లో భూ సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ గ్రామానికి ఇద్దరు సీఎం లు కేసీఆర్, రేవంత్ రెడ్డి లు వచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వంద సంవత్సరాల నుండి నక్ష సరిగా లేదన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ హయాంలో ధరణి సందర్భంగా నక్ష చేయడం జరిగిందన్నారు. లక్ష్మాపూర్ గ్రామ సమస్యపై అసెంబ్లీలో కేసీఆర్ ప్రస్తావించారని గుర్తు చేశారు. ఇలాంటి గ్రామాల కోసమే ధరణి తెస్తున్నారని అసెంబ్లీలో చెప్పారన్నారు. తరువాత సాటిలైట్ సర్వే చేశామని, ఆ సర్వేలో అనేక ఇబ్బందులు, అవకతవకలు అయ్యాయన్నారు. కొంతమంది రైతులకు ఒక్కనాడు కూడా రైతు బంధు సరిగా రాలేదన్నారు. మరి కొందరి రైతులకు సంబంధించి భూములు ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు పడ్డాయన్నారు. చాలామందికి లవాని పట్టా కింద పడడం జరిగిందన్నారు. ఈ అంశాలు చూసి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇదే గ్రామానికి వచ్చి కేసీఆర్ వల్ల తప్పు జరిగిందని, మేము సరిచేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఏర్పడి 2 సంవత్సరాలు అయ్యిందని, అతిపెద్ద రెవెన్యూ అయిన లక్ష్మాపూర్ గ్రామంలో ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు అయిన రైతులకు పాస్ బుక్కులు, రైతు భరోసా రాలేదన్నారు. గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని, దాని కోసం ఇక్కడి గ్రామస్థులతో కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి ఇక్కిరి
# సహదేవ్‌ను గెలిపించండి

**సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ కమిటీ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్**

**ఆలేరు, అక్షిత న్యూస్:**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ ఇక్కిరి సహదేవ్ రైతులు, కార్మికులు, కష్టజీవులు, పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల పక్షాన నిలబడిన అసలు సిసలైన నిజాయితీ గల అభ్యర్థని, కామ్రేడ్ సహదేవ్ కు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మారుజోడు సిద్దేశ్వర్ కోరారు. టంగుటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఇక్కిరి సహదేవ్ ను గెలిపించాలని కోరుతూ టంగుటూరు లో ప్రతి ఓటరును కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగిందని అన్నారు. ప్రచారం సందర్భంగా సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ సర్పంచ్ అభ్యర్థి ఇక్కిరి సహదేవ్ రైతు ప్రయోజనాల కోసం నిరంతరం ఆలోచించే వ్యకి అని, వ్యాపార దృక్పథం కాదని, దోపిడీ స్వభావం అంతకంటే కాదని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత కలిగిన అభ్యర్థి సహదేవ్ అని అందు కోసం కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిద్దేశ్వర్ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ అభ్యర్థి ఇక్కిరి సహదేవ్ తో పాటు, ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, జిల్లా నాయకులు కల్లెపు అడివయ్య, కట్టా సమరసింహారెడ్డి, కొత్తపేట వీరమల్లు, మారుజోడు కుమార్, గజరాజు మధు, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నర్సింగరావు, ఏలగందుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు ఈశ్వరాచారికి
# ఘన నివాళులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



బీసీ రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన మోసాన్ని తట్టుకోలేక నిండు ప్రాణాల ర్పించిన సాయి ఈశ్వరాచారికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు శుభప్రద్ పటేల్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు ఘనంగా నివాళు లర్పించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ,ఉపాధి రంగాలలో 42% రిజర్వేషన్స్ కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు, ఆ తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17% మాత్రమే కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఈశ్వరాచారి ప్రాణ త్యాగం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. జగద్గిరిగుట్ట బీరప్ప నగర్ లోని స్వర్గీయ ఈశ్వరాచారి



నివాసాన్ని రవిచంద్ర, పటేల్, యాదవ్ తదితర ప్రముఖులు ఆదివారం సాయంత్రం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుడు ఈశ్వరాచారి అకాల మరణం పట్ల ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శుభప్రద్ పటేల్, బాలరాజు యాదవ్ తదితర ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా దివంగత ఈశ్వరాచారి తల్లి ప్రమీల, సోదరుడు నందీశ్వర్, ఈశ్వరాచారి సతీమణి కవిత, కూతుళ్ల క్రితిక,సాయి చిట్టి, కుమారుడు సాయిదత్తాలను వారు ఓదార్చారు, పరామర్శించారు. తమతో పాటు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# బెంగళూరులో కొత్త స్టేడియం..

## ఈసారి చిన్నస్వామిలోనే ఐపీఎల్ మ్యాచ్‌లు..!



**బెంగళూరు:** ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనతో చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌లకు దూరమైంది. పదకొండు మంది మృతికి కారణమైనందున కోర్టు కేసు.. పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో.. ఆరు నెలలుగా ఇక్కడ ఒక్క మ్యాచ్ జరగడం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా చిన్నస్వామి నుంచి తరలిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్నస్వామి స్టేడియం బెంగళూరుకు గర్వకారణమని చెప్పిన ఆయన.. ఎలాగైనా రాష్ట్రంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని అన్నారు.

ఐపీఎల్‌లో తొలిసారి విజేతగా నిలిచిన ఆర్సీబీ జట్టు.. విజయ యాత్ర జూన్‌లో పెను విషాదానికి దారి తీసింది. 30 వేల సామర్థ్యమున్న చిన్నస్వామి స్టేడియానికి 3 లక్షలమంది పోటెత్తారు. అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనేందుకు వచ్చిన అభిమానులను పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక్కసారిగా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనతో చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు ఎండ్ కార్డ్ పడింది. జూన్ నుంచి.. మ్యాచ్‌ల పునరుద్ధరణ కోసం కర్నాటక క్రికెట్ సంఘం చేయని ప్రయత్నమంటూ లేదు. డిసెంబర్16న ఐపీఎల్ వేలం.. ఆ వెంటనే సీజన్ షెడ్యూల్ ప్రకటన వెలువడనున్న నేపథ్యంలో కర్నాటక ఉప-ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు.

'భవిష్యత్‌లో తొక్కిసలాట వంటి దుర్ఘటనలు జరగకుండా జాగ్రత్తపడుతాం. రాబోయే రోజుల్లో కర్నాటక క్రికెట్ స్టేడియం ఆధ్వర్యంలోని చిన్నస్వామిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం. చిన్నస్వామి మన బెంగళూరుకు గర్వకారణం. స్టేడియంలో మ్యాచ్‌లు ఆడించేటప్పుడు భారీగా అభిమానులను అనుమతించకుండా చర్యలు తీసుకుంటాం. అంతేకాదు చిన్నస్వామికి ప్రత్యామ్నాయంగా ఒక పెద్ద స్టేడియం నిర్మిస్తాం. నిరుడు తొక్కిసలాట తర్వాత నెలకొన్న పరిస్థితులతో ఐపీఎల్ మ్యాచ్‌లను బెంగళూరు నుంచి తలరిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే.. ఇప్పటికిప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోరని అనుకుంటున్నా. చిన్నస్వామిలోనే ఐపీఎల్ ఆడిస్తాం. అందుకు అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం' అని శివకుమార్ తెలిపారు.

### ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉంటేనే

బెంగళూరు నడిబొడ్డున 17 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన చిన్నస్వామి స్టేడియంలో భద్రతా లోపాలు ఉన్నాయని ఏకసభ్య కమిషన్ తీర్పునిచ్చింది. అందుకని పోలీసులు కర్నాటక క్రికెట్ సంఘానికి ఎన్‌ఓసీ ఇవ్వడం లేదు. దాంతో.. స్వతంత్ర సభ్యుడి నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేలా కర్నాటక ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఒకవేళ.. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈసారి కూడా చిన్నస్వామిలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగడం ఖాయం.

### సింహాచలం అప్పన్న స్వామిని

# దర్శించుకున్న విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ సింహాచలం వరాహ లక్ష్మీ వరాహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆడేందుకు వచ్చిన విరాట్.. ఆదివారం ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విరాట్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపంలో విరాట్‌కు స్వామివారి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందించి, శేషవస్త్రంతో సత్కరించారు. స్వామి వారికి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా విరాట్ మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకొని ఎంతో పారవశ్యానికి లోనైనట్లు విరాట్ తెలిపాడు. దర్శనం చేయించినందుకు, తీర్థ ప్రసాదం, స్వామివారి చిత్రపటం అందించినందుకు ఆలయ అధికారులకు ధన్యవాదాలు తెలిపాడు.

ఇదిలా ఉండగా.. దక్షిణాఫ్రికాతో విశాఖపట్నం వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 2-1 తేడాతో సిరీస్‌ను నెగ్గింది. అంతకు ముందు దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌ను ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా వన్డే సిరీస్‌ను నెగ్గడంతో టీమిండియాకు ఊరటనిచ్చింది. శనివారం జరిగిన మూడో వన్డేలో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సఫారీలు నిర్దేశించిన 271 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 39.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 271 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 121 బంతుల్లో 116 పరుగులతో నాటౌట్‌గా నిలువగా.. రోహిత్ శర్మ 73 బంతుల్లో 75 పరుగులు చేశాడు. ఇక టీమిండియా కింగ్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో 45 బంతుల్లో 65 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లతో హాఫ్ సెంచరీ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు.

### పెళ్లిని రద్దు చేసుకున్న

# స్మృతి మంధాన-పలాష్ ముచ్చల్..



**న్యూఢిల్లీ:** అందరూ ఊహించినట్లుగా టీమిండియా వుమెన్స్ క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ రద్దయ్యింది. సోషల్ మీడియా వేదికగా ఇద్దరూ పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్లుగా ఇద్దరూ అధికారికంగా ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 1.08 గంటల సమయంలో స్మృతి మంధాన ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ పెట్టింది. పలాష్‌తో పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. గత కొన్నివారాలుగా తన జీవితం గురించి ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయని.. ఈ సమయంలో బహిరంగంగా మాట్లాడడం ముఖ్యమని భావిస్తున్నాను.

వివాహం రద్దయ్యిందని.. ఈ విషయాన్ని ఇక్కడే ముగించాలనుకుంటున్నాను. ఈ సమయంలో రెండు కుటుంబాల గోప్యతను గౌరవించాలి. ముందుకు సాగేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను. మనందరి వెనుక ఒక గొప్ప ఉద్దేశ్యం ఉందని నేను నమ్ముతున్నాను. నా దేశానికి ప్రాతినిథ్యం వహించాలని కోరుకుంటున్నాను. వీలైనంత కాలం భారత్ తరపున ఆడటం కొనసాగించాలని, ట్రోఫీలు గెలవడం కొనసాగించాలని ఆశిస్తున్నాను. ఎప్పుడూ నా దృష్టి దానిపైనే ఉంటుంది. మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు, ఇకపై ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది.' అంటూ స్మృతి పోస్ట్ పెట్టింది.

ఆ తర్వాత పులాష్ సైతం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్లుగా తెలిపారు. 'నా జీవితంలో ముందుకు సాగాలనుకుంటున్నాను. నా వ్యక్తిగత సంబంధం నుంచి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాను. తనకు అత్యంత పవిత్రమైన వ్యక్తిగత విషయంపై నిరాధారమైన పుకార్లకు జనం తేలిగ్గా స్పందించడం చాలా కష్టంగా అనిపించింది. ఇది నా జీవితంలో అత్యంత క్లిష్టమైన దశ. తన విశ్వాసాలను పట్టుకుని గౌరవంగా ఈ పరిస్థితిని ఎదుర్కొంటా'నని పలాష్ ముచ్చల్ పోస్ట్ పెల్లాడు. అయితే, పరువు నష్టం కలిగించేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేసిన వారిపై తన బృందం న్యాయపరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.




బిజినెస్ Business

### కొనసాగుతున్న

# ఇండిగో సంక్షోభం..

## ఆదివారం 650 విమానాలు రద్దు..!



**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభం కొనసాగుతున్నాయి. ఆరో రోజు ఆదివారం దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో 650 విమానాలు రద్దయ్యాయి. ఇండిగోలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా గత ఆరు రోజుల్లో దాదాపు 3వేలకుపైగా విమానాలు రద్దయ్యాయి. దాంతో దేశంలో విమాన రాకపోకలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. లక్షలాది మంది ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నది. మరో వైపు ఇండిగోపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సంక్షోభంపై 24గంటల్లో స్పందించాలని పేర్కొంటూ డీజీసీఏ శనివారం ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్, సీవోవో, అకౌంటబుల్ మేనేజర్ పోర్కెరాస్‌లకు షో కాజ్ నోటీసులు జారీ చేసింది. కార్యాచరణ ప్రణాళిక, వనరుల నిర్వహణలో గణనీయమైన వైఫల్యం వల్లనే ఈ సంక్షోభం తలెత్తిందని డీజీసీఏ నోటీసుల్లో పేర్కొంది.

ఇండిగోలో కొనసాగుతున్న సంక్షోభానికి ప్రధాన కారణం కొత్త ఎఫ్‌డీటీఎల్ రూల్స్‌ను అమలు చేసేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడమేనని.. దాంతో విమానయాన సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోకూడదంటూ నోటీసుల్లో ప్రశ్నించింది. ఇండిగో సర్వీస్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో పౌర విమానయాన మంత్రి కే రామ్మోహన్ నాయుడు శనివారం సీనియర్ మంత్రిత్వశాఖ అధికారులు పీటర్ ఎల్బర్స్‌తో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. మరో వైపు ఏవియేషన్ మినిస్ట్రీ ప్రయాణికులకు పెండింగ్‌లో ఉన్న అన్ని రీఫండ్స్‌ను ఆదివారం రాత్రి 8 గంటల్లోగా క్లియర్ చేయాలని ఆదేశించింది. విమానాల రద్దు నేపథ్యంలో ప్రభావితమైన ప్రయాణికుల నుంచి రీషెడ్యూలింగ్‌కు ఎలాంటి ఫీజులు వసూలు చేయొద్దని స్పష్టం చేసింది. ఫిర్యాదులను పరిష్కరించేందుక, రియల్ టైమ్ అప్‌డేట్స్ అందించేందుకు ప్రయాణికులకు స్పెషల్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఐటీఆర్ నుంచి ఆధార్-పాన్ లింక్ సహా ఈ పనులకు 31 వరకే గడువు..

**న్యూఢిల్లీ:** 2025 సంవత్సరం చివరి నెల, డిసెంబర్ ప్రారంభం కావడంతో, అనేక ముఖ్యమైన పనులకు గడువులు దగ్గర పడుతున్నాయి. మీరు పాన్-ఆధార్ లింకింగ్, ముందస్తు పన్ను లేదా ఐటీఆర్‌కు సంబంధించిన పనులను వాయిదా వేస్తుంటే, ఇప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం ఆసన్నమైంది.

డిసెంబర్ 31 నాటికి ఈ పనులు పూర్తి కాకపోతే, బ్యాంకింగ్, పెట్టుబడి నుండి పన్ను దాఖలు వరకు అనేక సమస్యలు తలెత్తవచ్చు. ఈ 4 ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

### ఐటీఆర్ దాఖలుకు చివరి తేదీ డిసెంబర్ 10

ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 10, 2025. ఈ తేదీలోపు మీ రిటర్న్‌ను దాఖలు చేయడం సకాలంలో జరిగినట్లు పరిగణిస్తారు. అతిపెద్ద ఉపశమనం ఏమిటంటే గడువులోపు దాఖలు చేసిన రిటర్న్‌లకు ఎటువంటి ఆలస్య రుసుములు లేదా జరిమానాలు ఉండవు.

### ముందస్తు పన్ను గడువు డిసెంబర్ 15

తగ్గించిన తర్వాత అంచనా వేసిన ట్యాక్స్ లయబిలిటీ రూ.10,000 దాటిన వారు ముందస్తు పన్ను చెల్లించాలి. గడువు డిసెంబర్ 15. ఆలస్యం చేస్తే వడ్డీ, జరిమానాలు విధించవచ్చు, కాబట్టి సకాలంలో పన్ను చెల్లించడం ఉత్తమం.



### లేట్ ఐటీఆర్ దాఖలు గడువు డిసెంబర్ 31

మీరు 2024-25 ఆర్థిక సంవత్సరానికి మీ ఐటీఆర్‌ను ఇంకా దాఖలు చేయకపోతే, టెన్షన్ పడకండి. మీకు ఇంకా అవకాశం ఉంది. అయితే, ఈ అవకాశం ఆలస్య రుసుముతో వస్తుంది. 5 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు 1,000 రూపాయల ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది. 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 5,000 రూపాయల జరిమానా విధిస్తారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే ఈ గడువు తప్పినట్లయితే రిటర్న్ దాఖలు చేయలేరు.

### డిసెంబర్ 31 నాటికి ఆధార్-పాన్ లింక్ తప్పనిసరి

మీ ఆధార్ అక్టోబర్ 1, 2024న లేదా అంతకు ముందు తీసుకున్నదైతే డిసెంబర్ 31లోపు దానిని మీ పాన్ కార్డ్‌తో లింక్ చేయడం అవసరం. దీన్ని ఆలస్యం చేయడం వలన మీ పాన్ డీయాక్టివేట్ అవుతుంది. ఇది మీ బ్యాంకింగ్, పెట్టుబడి, డీమ్యాట్, ఐటీఆర్ ఫైలింగ్‌కు అంతరాయం కలిగించే అవకాశం ఉంది. లింక్ చేసే ప్రక్రియ చాలా సులభం. ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో మీ పాన్, ఆధార్, నమోదు చేయడం ద్వారా నిమిషాల్లో దీన్ని పూర్తి చేయవచ్చు.

### వరుసగా రెండవ వారం పడిపోయిన

# భారత విదేశీ మారక నిల్వలు..

### పెరిగిన బంగారం నిల్వలు

**న్యూఢిల్లీ:** గత వారం రోజులుగా భారత విదేశీ మారక నిల్వలు తగ్గాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం, నవంబర్ 28తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు 1.877 బిలియన్ల క్షీణతను నమోదు చేసి, 686.227 బిలియన్లకు చేరుకున్నాయని ఆర్బీఐ తెలిపింది.

గత వారం 4.472 బిలియన్ల తగ్గుదల తర్వాత ఈ తగ్గుదల సంభవించింది. ఇది దేశంలోని ఫారెక్స్ హోల్డింగ్స్‌లో ఇటీవలి తగ్గుదల ధోరణిని కొనసాగిస్తోంది.

బంగారు నిల్వల్లో పెరుగుదల

రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలలో అతిపెద్ద వాటా విదేశీ కరెన్సీ ఆస్తులు, ఇది 557 బిలియన్లు. ఇందులో



3.5 బిలియన్ల తగ్గుదల ఉంది. అయితే, బంగారు నిల్వల్లో పెరుగుదల ఉంది. 1.6 బిలియన్ల పెరుగుదల ఉంది. అది 105 బిలియన్లకు చేరుకుంది. సెప్టెంబర్ 27, 2024తో ముగిసిన వారం ప్రారంభంలో, మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు రికార్డు స్థాయిలో 704.885 బిలియన్ల వద్ద ఉండటం గమనించదగ్గ విషయం.

రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, గత వారం భారత్ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ లో స్వల్ప పెరుగుదల ఉంది. గత వారంలో 63 మిలియన్ల స్వల్ప పెరుగుదల ఉంది. ఇప్పుడు అది 18 బిలియన్లకు పెరిగింది. అదే వారంలో, అంతర్జాతీయ ద్రవ్య నిధి వద్ద ఉంచబడిన దేశం రిజర్వ్ కరెన్సీ నిల్వలు కూడా 16 మిలియన్లు పెరిగాయి. ఇప్పుడు దాని నిల్వలు 4.7 బిలియన్లకు పెరిగాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# నీర్నెములలో ఊరూవాడా కదిలింది

**సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి భారీ ర్యాలీ**

**అభివృద్ధి కావాలి కందిమల్ల గోపాల్ రెడ్డి రావాలి**

**మా పాలనలో అభివృద్ధి ఒకటే లక్ష్యం**

**ఉంగరం గుర్తుకు ఓటేయండి**
**కందిమల్ల గోపాల్ రెడ్డిని గెలిపించండి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఆదివారం గ్రామంలో అత్యంత భారీ స్థాయిలో ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించారు. అభ్యర్థి పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను ఈ ర్యాలీ స్పష్టం చేసింది. కందిమల్ల గోపాల్ రెడ్డి ర్యాలీలో ఊరూవాడా కదలి వచ్చినట్లుగా అశేష జనవాహిని పాల్గొంది. మహిళలు, యువత అధిక సంఖ్యలో ర్యాలీ ముందు నడిచారు. ర్యాలీ గ్రామంలోని ప్రతి వీధి గుండా సాగింది. కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి, పెద్దల ఆశీస్సులు తీసుకుని, ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సం దర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యలైన మంచినీటి వసతి, రోడ్ల నిర్మాణం, మరియు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి నీర్నెముల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. "ప్రజల కష్టాలు తెలిసిన బిడ్డగా మీ ముందుకు వచ్చాను. నాకు ఒక అవకాశం ఇవ్వండి. నిజాయితీతో కూడిన పాలన ఎలా ఉంటుందో రుచి చూపిస్తాను. మీ నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ము చేయను." అని కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, ముఖ్యంగా మహిళలు, కందిమల్ల గోపాల్ రెడ్డి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. "మా సమస్యలు తెలిసిన నాయకుడు కందిమల్ల గోపాల్ రెడ్డి ఈసారి ఆయనను గెలి పించుకుంటాం," అని ఒక స్థానిక మహిళా ఓటరు అభిప్రాయపడ్డారు. కందిమల్ల గోపాల్ రెడ్డి నిర్వహించిన ఈ భారీ ప్రచార ర్యాలీ నీర్నెముల గ్రామ ఎన్నికల్లో అయన విజయావకాశాలను మరింత బలోపేతం చేసిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## పంచాయతీల పట్టుకు బండి వ్యూహం

**గెలుపుపై దృష్టి ప్రతి మండలానికి అబ్జర్వర్**



**కరీంనగర్ టౌన్, అక్షిత న్యూస్ :**

రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. మొదటి విడత నామినేషన్లు దాఖలు చేసిన సర్పంచ్ అభ్యర్థులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు చేశారు.ఎన్నికల పర్యవేక్షణ కోసం ప్రతి మండలానికి ఒక అబ్జర్వర్‌ను నియమించినట్లు ఆయన వెల్లడించారు. గెలుపు లక్ష్యంగా జాగ్రత్తగా పనిచేయాలని, పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని అభ్యర్థులకు భరోసానిచ్చారు. విజయావకాశాలు ఉన్న గ్రామ పంచాయతీలను ప్రాధాన్యతగా గుర్తించి, వాటికి కరీంనగర్ నుంచి ప్రత్యేక బృందాలను పంపిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతం దిశగా ఈ చర్యలను భాగంగా అభివర్ణిస్తున్నారు.

## ఏకగ్రీవ ఫలితాలతో కాంగ్రెస్‌కు ప్రజా ఆశీర్వాదం

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి అభినందనలు**



**నారాయణఖేడ్,అక్షిత ప్రతినిధి:**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం గైరన్ తండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థి వాదితే మోహన్‌తో పాటు ఆరు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే విధంగా నారాయణఖేడ్ మండల పరిధిలోని కంజీపూర్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి విజేతలకు అభినందనలు తెలుపుతూ, తండా అభివృద్ధికి ప్రజలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గైరన్ తండా మరియు కంజీపూర్ తండా కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు తండా పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చవాన్ హాస్పిటల్స్ కార్డియాలజీ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చావన్ హాస్పిటల్స్ యాజమాన్యులు ఉదయ్ చవాన్ వినయ్ చవాన్ చవాన్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కార్డియాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ చవాన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముకేశ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కరుణానిధి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిజెపి ఉపాధ్యక్షులు బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత గాన గాంధర్వుడికి ఘన నివాళి

**కొత్వాల శ్రీనివాసరావు**



**భద్రాద్రి కొత్తగూడెం , అక్షిత ప్రతినిధి.**

భారతదేశ సంగీత ప్రస్థానాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహోన్నత గాన గాంధర్వుడు ఘంటసాల అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభివర్ణించారు. అపర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా ఆదివారం కాసిం మెగా ఈవెంట్స్, వెంకటేశ్వర కళానాట్య మండలి మరియు పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కొత్వాల జ్యోతి వెలిగించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ పౌరాణిక, సాంఘిక, జానపద గేయాలను అద్భుతమైన సుర-లయలతో ఆవిష్కరించి ఘంటసాల శ్రోతల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఆయన పాటలు సంగీతానికి శాశ్వత చిరస్మరణీయతను చేకూర్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఏడిఈ వై. వెంకటేశ్వరరావు, షేక్ కాసిం, షేక్ బాషా, సైదులు, రసూల్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ల చంద్ర శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు, రక్త దాన శిబిరం ఏర్పాటు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు , అభిమానుల మధ్య వేముకుంట గౌతమి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ యువ డైనమిక్ నాయకుడు కట్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నిర్వహించిన రక్త దాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ మొహమ్మద్ ఖాన్, హరికిషన్, అలీ అహ్మద్ ఖాన్, చంద్రమౌళి,మహమ్మద్ హనీఫ్, కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఆదివారం రాత్రి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండలంలోని యాద్గారుపల్లి, తడకమళ్ళ, తక్కెళ్లపాడు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ అనంతరం మిర్యాలగూడ డి ఎస్పి కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో అభ్యర్థులకు, ప్రజలకు ధైర్యం కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

**రెబల్స్ ఉపసంహరించుకోవాలి..**
**లేకుంటే చర్యలు తప్పవు**

**పార్టీ కోసం త్యాగం చేసిన వారికి పదవులు ఇస్తాం: కెఎల్ఆర్**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తరఫున నిలిపిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సర్పంచ్, వార్డుల అభ్యర్థుల విజయావకాశలపై ఆయన నివాసంలో పార్టీ ముఖ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు సహా బూత్ కమిటీ, గ్రామ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు, దేవాలయ కమిటీలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు తమ ఊర్లో, బూత్ లో లీడ్ వచ్చే విధంగా కృషి చేయాలని కిచ్చన్న సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లకు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేసినా ఉపసంహరించుకుని పార్టీ తరఫున నిలిపిన అభ్యర్థులకు ప్రచారం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. లేకుంటే ఉపేక్షించబోమని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేశాం- మీ సేవలను గుర్తిస్తాం కిచ్చెన్న కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన సీనియర్లు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు, ఇతర ఉన్నత స్థానాల్లో అవకాశాలు కల్పిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. మండల, గ్రామ కమిటీల నిర్ణయం మేరకే గెలుపు గుర్రాలను బరిలో ఉంచామని చెప్పారు. అందువల్ల పార్టీ ఆదేశాలను అందరూ పాటించాలని లక్ష్మారెడ్డి కోరారు.

## "జనం బాట"కు సిద్ధమైన జాగృతి




**జిల్లావ్యాప్తంగా కవిత సందర్శన**

**జాగృతి 'జనం బాట' కార్యక్రమం విజయవంతం చేయాలి**

**జాగృతి జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 18, 19 తేదీల్లో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరగనున్న రెండు రోజుల 'జనం బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సబ్బండ వర్గాల ప్రజలను తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లకావత్ రూప్ సింగ్ కోరారు.ఆదివారం కొత్తగూడెం పట్టణంలో జరిగిన తెలంగాణ జాగృతి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజా సమస్యలను సమగ్రంగా తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రెండు రోజులపాటు కల్వకుంట్ల కవిత జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల్ని ప్రత్యక్షంగా కలుసుకోనున్నారని చెప్పారు. అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని జాగృతి చేపడుతున్న ప్రజా సేవా కార్యక్రమాలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న, రాష్ట్ర కార్యదర్శి పవన్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్జగదీష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, ఆటో విభాగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆదినారాయణ, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట సాంబశివరావు, లాలు ఖలీల్, భాగ్యలక్ష్మి, విజయ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

### గులాబీ దండు సైన్యమంతా

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి**



**ఆత్మకూరు(ఎం)అక్షిత న్యూస్:**

మండల కేంద్ర పరిధిలో ప్రతి గ్రామానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి స్థానిక సంస్థలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాయమాటలతో ఉచిత హామీలతో ప్రజలను మోసం చేస్తూ మభ్యపెడుతున్న తీరును అందరు..గమనించి జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి గట్టి గుణపాఠం నేర్పాలని..బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని..నోట్ల కట్టలకు మందు బాటిళ్లకు మన ఓటు అమ్ముకోకూడదని,గ్రామాలలో స్థానిక సంస్థలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సబ్మిట్ కు సంబంధించి భద్రత ఏర్పాట్లు

**వెహికల్ చెకింగ్‌లో పాల్గొన్న రాచకొండ సి పి సుధీర్ బాబు**

**ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, బందోబస్త్ మీద వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూనే వెహికల్ చెకింగ్ లో పాల్గొన్న రాచకొండ సిపి సుధీర్ బాబు, ఐపిఎస్. బందోబస్త్ విషయంలో ఏ మాత్రం పొరపాటు చేయవద్దని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## వార్డు సభ్యులుగా గెలిపించాలని జోరుగా ప్రచారం

**అభివృద్ధి చేస్తా గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటయ్యండి**

**నీర్నెముల 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఆదరించి గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటేయ్యండి 6వ వార్డును అభివృద్ధి చేస్తాన్నని నీర్నెముల 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్ అన్నారు. ఆదివారం రోజు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ పంచాయతీ 6వ వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు ఓటర్ల నుండి సానుకూల స్పందన వస్తుందని అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే సస్పెన్షన్ వేటు తప్పదు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి**



**వలిగొండ /అక్షిత న్యూస్:**

స్థానిక గ్రామ పంచాయతి ఎన్నికల్లో మండలంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు,కార్యకర్తలు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే,సస్పెన్షన్ వేటు తప్పదని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థులు,వారు తప్ప మిగతావారు,అభ్యర్థులుగా నిలబడి పార్టీ కండువాలు, జెండాలతో,ప్రచారం చేసుకున్నట్లయితే వారిని పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి లేని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని పత్రిక ప్రకటనలో తెలిపారు.

# ఆచితూచి అడుగేస్తున్న అందాల భామ..



చాలా మంది హీరోయిన్ స్టార్ డమ్ కోసం ఎంతో కష్టపడుతూ ఉంటారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ తమ అందాలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాగే తమ నటనతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాగే చాలా మంది హీరోయిన్స్ ఇతర భాషల నుంచి వచ్చి టాలీవుడ్ లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. ఈ చిన్నది కూడా వేరే భాష నుంచి వచ్చి తెలుగులో ప్రేక్షకులకు దగ్గరైంది. తెలుగులో ఈ బ్యూటీ చేసిందే తెలుగులో మూడు సినిమాలు.. వాటిలో ఒక ఒక్క సినిమా హిట్ అయ్యింది. మిగిలిన రెండు సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. కానీ తన అందంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఈ అమ్మడు తెలుగులో సినిమాలుతగ్గించడంతో అభిమానులు కూడా చాలా ఫీల్ అవుతున్నారు. అంతే కాదు మనకు వచ్చే లవర్ కూడా ఇలానే ఉండాలి అని కుర్రాళ్ళు అంతా అనుకునేలా తన అందంతో కవ్వించింది. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. కళ్యాణి ప్రియదర్శన్. ఈ ముద్దుగుమ్మ అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా నిరాశపరిచింది కానీ.. కళ్యాణి తన నటనతో, అందంతో ఆకట్టుకుంది. హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది. చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. తెలుగులో మంచి అవకాశం వస్తే చేయడానికి రెడీగా ఉంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలు అభిమానులను, నెటిజన్స్ ను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## గ్రాండ్‌గా లాంచ్ అయిన సూర్య 47



కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఇప్పటికే ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో కరుప్పు సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే మరోవైపు సూర్య 47 ప్రాజెక్టును కూడా లైన్‌లో పెట్టాడు. ఈ చిత్రానికి మాలీవుడ్ మూవీ ఆవేశం ఫేం జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రేజీ వార్త వచ్చేసింది. సూర్య 47 చిత్రం పూజాకార్యక్రమం ఆదివారం చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. సూర్య అండ్ టీం, ఇతర సభ్యులు ఈవెంట్‌లో పాల్గొన్నారు. సూర్య ఈ చిత్రంలో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. మలయాళం, తమిళ బైలింగ్యువల్ మూవీగా రాబోతున్న ఈ చిత్రానికి సుశిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్‌కు సంబంధించిన వివరాలపై త్వరలో క్లారిటీ రానుంది.

మలయాళంలో యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఫహద్ ఫాసిల్ హీరోగా జీతూ మాధవన్ తెరకెక్కించిన ఆవేశం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. మరి జీతూ మాధవన్ సూర్యతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్.

## నా దారి రహదారి అంటున్న నరసింహా..



### తలైవా మళ్లీ వచ్చేస్తున్నాడు

ప్రతీ యాక్టర్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాలుండటం చూస్తూనే ఉంటాం. అయితే ఇండస్ట్రీని షేక్ చేసి ట్రెండ్ చేసిన సినిమాలు అరుదుగా వస్తుంటాయి. అలాంటి ఆణిముత్యాల్లో ఒకటి నరసింహ. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం నరసింహ. కేఎస్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో శివాజీ గణేశన్, రమ్యకృష్ణ, సౌందర్య కీలకపాత్రల్లో నటించారు. 1999లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ ఇప్పటికీ ఎప్పటికీ ఆల్‌టైం ఫేవరేట్‌గా నిలుస్తుందని.. సినిమాలో వచ్చే డైలాగ్స్ చెప్పేస్తాయి.

కాగా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి ఈ మ్యాజిక్‌ను చూడాలనుకునే వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. రజినీకాంత్ బర్త్ డే సదర్భంగా 2025 డిసెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నట్టు సౌందర్య రజినీకాంత్ ట్వీట్ చేసింది. అప్పట్లో ఈ చిత్రం 200కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా స్క్రీనింగ్ అయింది. మళ్లీ పాతికేళ్ల తర్వాత థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందని సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇంకేంటి మరి మరోసారి నరసింహను సిల్వర్ స్కీన్‌పై చూసేందుకు రెడీగా ఉండండి.

50 వసంతాలు.. వన్ అండ్ ఓన్లీ రజినీకాంత్.. తన చరిష్మా, మ్యానరిజం, హ్యూమానిటీతో, బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేశారు. ఆయన నటించిన ఐకానిక్ క్రియేషన్స్‌లో ఒకటి. సూపర్ స్టార్ స్వయంగా నటిస్తూ నిర్మించిన చిత్రం పడయప్ప 25 ఏండ్ల మళ్లీ మీ ముందుకు అంటూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట వైరల్

## కిచ్చా సుదీప్ కొత్త మూవీ 'మార్క్' ట్రైలర్ విడుదల



కన్నడ స్టార్ నటుడు కిచ్చా సుదీప్ హీరోగా నటిస్తున్న తాజా యాక్షన్ డ్రామా చిత్రం 'మార్క్'. ఈ సినిమాను దర్శకుడు విజయ్ కార్తికేయ రూపొందించారు. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా తెలుగు, కన్నడ, తమిళం భాషల్లో ట్రైలర్లను విడుదల చేసింది. ఈ ట్రైలర్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ట్రైలర్ చూస్తుంటే.. సుదీప్ ఇందులో ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. అనుకోకుండా చిన్నపిల్లలు మిస్ అయ్యి చనిపోతుండగా.. ఈ కేసును సుదీప్ ఎలా చేధించాడు అనేది ఈ సినిమా కథ అని టాక్. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.



## 'శశిరేఖ' వచ్చేసింది..

### 'మన శంకర వరప్రసాద్ గారు' నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవర ప్రసాద్' చిత్రం నుంచి తాజాగా రెండో పాటను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే విడుదలైన మొదటి పాట 'మీసాల పిల్ల' భారీ విజయాన్ని సాధించి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం తదుపరి పాట అప్‌డేట్‌తో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. 'శశిరేఖ' అనే పేరుతో వచ్చిన ఈ రెండో పాట ఆదివారం చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు భీమ్స్ సిసిరిలియో సంగీతం అందించాడు. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి అగ్ర తారలు నటించారు. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ (షైన్ స్క్రీన్స్) సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## 'ఓ శాంతి శాంతి శాంతి' టీజర్ వచ్చేది అప్పుడే




దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ యువ సంచలనం తరుణ్ భాస్కర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ శాంతి శాంతి శాంతి'. మలయాళంలో వచ్చిన జయ జయ జయ జయహే సినిమాకు రీమేక్‌గా రాబోతుంది ఈ చిత్రం. ఈ సినిమాకు ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహిస్తుండగా సృజన్ యారబోలు, ఆదిత్య పిట్టే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను డిసెంబర్ 08న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కామెడీ కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోబోతుందని చిత్రబృందం తెలిపింది.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసుకుందాం: బండ రాజు

**యువ నాయకుడు.బండ రాజు**

**ప్రచారంలో దూసుకెళ్తున్న నాయకులు**





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బండ రాజు గ్రామ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు. గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగిన యువకుడిగా, గ్రామ అభివృద్ధికి పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు. చదువుకున్న వ్యక్తిగా, కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి కృషి చేస్తానని గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బండ రాజు చెప్పారు. మన కొలనుగూడ గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని నాకు మీ ఆశీర్వాదం మద్దతు ఇవ్వండి అని ఆయన గ్రామ ప్రజలను కోరారు బండ రాజు కొలనుగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మహేందర్, మల్లేష్, సలీం,దేవేందర్, రామకృష్ణ,చంద్రశేఖర్, శంకర్, జంగయ్య, ట్రాక్టర్ మల్లేష్, రజనీకాంత్, బన్నీ, మధు, శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**సర్పంచ్ అభ్యర్థి కోడెపాక పద్మ బాబు**

**హనుమకొండ అక్షిత ప్రతినిధి:**



హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని సూదన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని కోడేపాక పద్మ బాబు హామీ ఇచ్చారు.ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలలో భాగంగా సుదనపల్లి గ్రామం కు ఎస్సీ మహిళకు రిజర్వుడు కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నాని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. గ్రామానికి అవసరమైన మంచి పనులు చేసేందుకు కృషి చేస్తానని,నిరంతరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో మంచి నీటి సమస్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు.గత పది ఏళ్ళగా తన భర్త బాబు పంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి, గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తన భర్త అందించిన స్పూర్తితో ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే,తనను గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## ధర్నాచౌక్ వద్ద బోయ మహాధర్నాకి బయలుదేరిన మియాపూర్ బిజెపి శ్రేణులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే బోయ మహా ధర్నా కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లిన బిజెపి పార్టీ శ్రేణులు. మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ నండి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు జిల్లా ఎస్సీ మోర్చా విజయేందర్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు ఆకుల మహేష్, గుండె గణేష్ ముదిరాజ్, శివారెడ్డి కుమారస్వామి, పారానంది నాగులు, పట్టాభిరామ్, రామకృష్ణారెడ్డి, రెడ్డమ్మ ప్రభాకర్, డి నాగేశ్వరరావు డి ప్రసాద్, చోటురామ్ అనిల్, మహేష్ యాదవ్ వెంకట్ , మియా పూర్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య, కొంచెం శివరాజ్, మన్నె సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు జాజి రావు శీను , కోడెల ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మైనార్టీ అధ్యక్షుడు రూరా సింగ్ మహిళా అధ్యక్షురాలు మాధురి, డివిజన్ నాయకులు ముఖేష్ గౌడ్, డేవిడ్, ఏసుబాబు , అప్పారావు ప్రసన్న, జాజీరావు రాము, హరి, అభి, సోను రాహుల్, వినోద్, బబ్బులు, పవన్, సునీల్ ,రోహిత్ దుర్గ, వెంకట్, చందు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## ఆదరించి ఆశీర్వదించండి... అభివృద్ధి లక్ష్యంగా సేవలను అందిస్తా

**చింతలపల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు అభ్యర్థి అడ్డూరి అనిల్**

**ఏడవ వార్డులోని ఎటువంటి సమస్యనైనా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు**

**ఎల్కతుర్తి డిసెంబర్ 7 అక్షిత ప్రతినిధి**



ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీ ఏడో వార్డు నుంచి అడ్డూరి అనిల్ తమ నామినేషన్‌ను నవంబర్ 29న దాఖలు చేశారు. స్థానిక సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. అడ్డూరి అనిల్ విద్యావంతుడిగా, యువ నాయకుడిగా గ్రామంలో మంచి గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను నేరుగా ప్రశ్నించగల ధైర్యం, కలిగిన వ్యక్తి, సమాజంపై అవగాహన కలిగిన వ్యక్తి, సమస్యల పరిష్కారానికి అధికారులను సంప్రదించే వరకు చొరవ తన వ్యక్తిత్వంలో భాగమని అనిల్ పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా అనిల్ మాట్లాడుతూ %–%“7వ వార్డు అభివృద్ధి, పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు నా ప్రాధాన్యత. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తాను” అని అన్నారు.

## ఓటర్లను భయపడితే క్రిమినల్ కేసులు తప్పవు

**ఎస్సై ప్రవీణ్ కుమార్**



**అక్షిత న్యూస్ మునగాల**

ఈనెల 14న జరగబోయే పోలింగ్ సందర్భంగా ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా గ్రామాలలో భద్రత పెంచామన్నారు ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా మండల ప్రజలను ఎస్సై కోరారు ప్రశాంతమైన వాతావరణంలో మండల వ్యాప్తంగా పోలింగ్ నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై మండల ప్రజలను కోరారు

# తులాభారంతో తండ్రికి కిరీటం

**అనంత విలువలకు చిహ్నం**

**రిటైర్డ్ పంతులుకు తనయుల గిఫ్ట్**

**సూరారంలో తండ్రికి దక్కిన గౌరవం**

**85వ జన్మదిన వేడుకల్లో తులాభారం వేసి, శాలువాతో సత్కరించుకున్న తనయులు**





**కుత్బుల్లాపూర్,అక్షిత ప్రతినిధి :**

తులాభారంతో తండ్రికి తనయులు మకుటం ధరింపజేశారు. తండ్రి పట్ల తనయులకు ఉన్న అనంత విలువలకు చిహ్నంగా నిలిచింది. రిటైర్డ్ పంతులుకు తనయుల నుంచి గిఫ్ట్ లభించింది. సూరారంలో తండ్రికి తనయుల నుంచి దక్కిన గౌరవం అందరిని మంత్ర ముగ్ధులను చేసింది.

తండ్రి 85 వ జన్మదిన వేడుకల్లో తులాభారం వేసి, శాలువాతో ఘనంగా సత్కరించుకున్నారు.తల్లిదండ్రులను హింసిస్తూ కసాయి చేష్టలకు పాల్పడుతున్న నేటి సమాజానికి దిక్సూచిలా నిలిచారు. ఇద్దరు అన్నదమ్ములు.తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేస్తూ తిడుతూ కొడుతూ నరకయాతన పెడుతున్న పలువురికి ఆలా కాదు ఇలా తల్లిదండ్రులను చూసుకోవాలని ఆదర్శవంతంగా నిలిచారు ఒక కుటుంబ సభ్యులు. తల్లిదండ్రులు దైవ సమానులు అనే విధంగా తమ ఆలోచనలు అభిప్రాయాన్ని సమాజానికి చాటి చెప్పారు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోలా ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోలా ఈశ్వరయ్య (85) కు ఇద్దరు కుమారులు కోల రవీందర్, కొల వెంకటేష్, ఒక కుమార్తె ఉన్నారు. చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ఈశ్వరయ్య కొడుకులను, కుమార్తెను పెంచి ప్రయోజకులను చేశారు. అందరికి పెళ్లిళ్లు చేసి, సామాజిక స్పృహతో వారికి దిశా నిర్దేశం చేస్తూ ఈశ్వరయ్య కుటుంబ సమాజంలో మంచి పేరును తెచ్చుకున్నారు. తమ తండ్రి 85 వ జన్మదిన సందర్భంగా ఆదివారం సూరారం కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో తండ్రి ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు.



**తండ్రికి తులాభారం వేసిన కుమారులు**

రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య జన్మదిన వేడుకల్లో ఆహ్వానాలు అందించేటప్పుడు తమ కుమారులు వినూత్న పద్ధతికి శ్రీకారం చుట్టారు. వేడుకలకు హాజరయ్యే వారు బహుమతులు, శాలువాలు పూల మొక్కలు, దయచేసి తీసుకురావద్దని ఎవరైనా ఏవైనా కానుకలు తేవాలి అనుకుంటే పెన్నులు పుస్తకాలు, చిన్నారులకు చదువుకు ఉపయోగపడే వస్తువులు తీసుకురావాలని కోరారు. అదే పద్ధతిలో బంధువులు స్నేహితులు కోల కుటుంబ సభ్యులు అంతా కలిసి ఈశ్వరయ్యను తక్కెడ లోవైపు లోవైపు కూర్చోబెట్టి మరోవైపు పుస్తకాలు, ఒక రూపాయి రెండు రూపాయల నాణాలు, పెన్నులు పెట్టి తులాభారం వేశారు.ఇవ్వన్ని అనాథ పిల్లలకు, నిరు పేద విద్యార్థులకు అందిస్తామని తమ తండ్రిని ఎంతో సంతోష పెట్టారు. ఇలాంటి ఘటనలో సమాజానికి దిక్సూచిలా మారుతాయి అని, తమ కుమారులను చూస్తుంటే సంతోషంగా ఉందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య అన్నారు. తల్లిదండ్రులపై కోపంతో గొడవలు పడుతున్న నేటి సమాజానికి ఇటువంటి ఘటనలు ఎంతో ఆదర్శమంతా నీవు అవుతాయని నేటి యువత ఇలాంటి మార్గాలను ఎంచుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించుకోవాలని వేడుకలకు హాజరైన వక్తలు కోలా కుటుంబ సభ్యులను ప్రశంసించారు.

# గులాబీ దశాబ్దం స్వర్ణయుగం

**రెండేళ్లలో ఆర్మూర్ అధోగతి**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**







బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్మూర్ అభివృద్ధి శిఖరాలకు చేరగా, కాంగ్రెస్%–%బీజేపీ పాలనలో కేవలం రెండేళ్లలోనే నియోజకవర్గం అధోగతికి జారిపోయిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ

కేసీఆర్ దయతో రూ.3వేల కోట్లు తెచ్చి ఆర్మూర్‌ను సుందరం గా తీర్చిదిద్దాం. 100 పడకల ఆస్పత్రి, సిద్దులగుట్ట అభివృద్ధి, పంచగూడ వంతెన, రూ.500 కోట్ల రోడ్లతో ఆర్మూర్ రూపురేఖలు మార్చాం” అన్నారు. కాంగ్రెస్%–%బీజేపీలపై తీవ్రంగా విమర్శలు చేశారు. ప్రజల సమస్యలు పట్టని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నిర్వాకం వల్ల అభివృద్ధి మాయం అయింది. కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి అభివృద్ధి గిట్టని నాయకుడు అని విమర్శించారు.100 పడకల ఆస్పత్రిలో 44 మంది డాక్టర్ల కు బదులుగా 2 డాక్టర్ లు 120 నర్సుల బదులుగా 3 నర్సులు మాత్రమే ఉండటం దారుణమని అన్నారు.

కాంగ్రెస్%–%బీజేపీలు ఆర్మూర్‌ను అష్టదరిద్రంలోకి నెట్టాయి. కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడానికి ప్రజల మధ్యే ఉంటా” అని జీవన్ రెడ్డి శపథం చేశారు.ఈ

కార్యక్రమంలో పూజ నరేందర్, పోల సుధాకర్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా నరాల సత్యనారాయణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పొలిటికల్ జేఏసీ రెండు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం రెండు వేల మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని 3500 మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని తీర్మానించడం జరిగినది అని తెలియజేశారు. తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రజా సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తుంది.ప్రజలే మా ధైర్యం ప్రజల కోసమే మా పోరాటం అనే నినాదంతో ఏర్పడినదే తెలంగాణ పొలిటికల్ జేఏసీ అని అన్నారు.వైస్ చైర్మన్ గా ధారావత్ గణేష్ నాయక్ వట్టం ఉపేందర్ అంగోతు రాంబాబు సెక్రటరీ జనరల్ గా బత్తుల సోమయ్య ప్రధాన కార్యదర్శిగా బానోతు హుస్సేన్ నాయక్ పూనెం శ్రీనివాస్ అధికార ప్రతినిధిగా తోడేటి శంకర్ గౌడ్ అనంతుల మధు రాష్ట్ర కార్యదర్శులుగా తుల్జా రెడ్డి పాలకుర్తి కృష్ణ సంగిశెట్టి క్రిస్టాఫర్ మహిళా కార్యదర్శిలుగా కంచర్ల మంజూష కందుకూరి శ్వేత సింగరాజు శ్యామల రాష్ట్ర కమిటీ సభ్యులుగా మాలోతు రామన్న నాయక్ తునికి పాటి చారి ఇస్లావత్ సంతోష్ నాయక్ కుక్క సత్యం గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ పేర్కొన్నారు.

## ప్రపంచీకరణ పేరుతో జరిగే విధ్వంసాన్ని ఆపాలి

**కే. ఆనందాచారి**

**తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నేడు ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ ల పేరుతో మానవ సంబంధాల మధ్య జరిగే విద్వేషాలను నిరోధించుటకు “తెలంగాణ సాహితీ సంస్థ” కృషి చేయాలని తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారి కోరారు. ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని తెలంగాణ హెూటల్ లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా “తెలంగాణ సాహితీ సంస్థ ఆవిర్భావ” సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పాలకులు దేశంలో ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ పేరుతో మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు , తినే తిండిని మార్చివేసి , వస్తువుల వినిమయం పెంచారని ఆయన అన్నారు. ప్రపంచీకరణ అనేది పేదవాన్ని దోచుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. పాలకులు సనాతన ధర్మం పేరుతో అంటరానితనం , అస్పృశ్యత ను పెంచి పోషించాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల కారణంగా నేటి యువత ఉద్యోగం, భద్రత కోసం రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని, ఇలాంటి శ్రమ దోపిడీ , విష సంస్కృతి, సాంప్రదాయాలు మారాలని, కవులు కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సాహితీ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ బాధ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు ఏభూషి నర్సింహా, మధు మోహన్, హనుమంతు, కొడారి వెంకటేష్, ముత్తి రెడ్డి, వెంకన్న , ఉప్పలయ్య, రాజేందర్, నాగభూషణం , ముత్యాలు, రాజు తదితరులు పాల్గొన్నారు

# మంచి భోజనం అందించాలి

**గిరిజన గురుకుల పాఠశాల తనిఖీ**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**



అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కొడగల్ గ్రామము జడ్చర్ల మండలం లో గల గిరిజన గురుకుల పాఠశాల తనిఖీ చేశారు అక్కడ వంటగదిని సరుకు నిల్వ ఉంచు గదులను విద్యార్థినీలు భోజనం చేయు హాలును విద్యార్థులు చదువుకొను తరగతి గదులను పరిశీలించడం జరిగింది. అక్కడే విద్యార్థినీలతో కలిసి ఉదయం అల్పాహారం తీసుకోవడం జరిగింది విద్యార్థినీలతో మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సమయపాలన పాటించాలని సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కొడ%శీ%గల్ గ్రామ పరిధిలో గల వరి కొనుగోలు కేంద్రం తనకి చేశారు అక్కడ రైతుల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికీ అప్పుడు తూకం వేస్తూ వారి అకౌంట్ వివరాలు ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని వాహనాలను అందుబాటులో ఉంచుకొని రైస్ మిల్లులకు వెంటనే పంపించాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించడం జరిగింది అక్కడ అలాగే ధాన్యం తేమశాతాన్ని పరిశీలించడం జరిగింది.





మెట్టుగడ్డ మహబూబ్ నగర్ పట్టణంలో గల బాలసదనం మరియు శిశు గృహాన్ని పరిశీలించడం జరిగింది. బాలసదనంలో గల విద్యార్థినిలతో కలిసి కాసేపు వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది శిశు గృహంలో అక్కడ ఉన్న చంటి పిల్లల ఆలనా పాలన చూసుకుంటున్న సిబ్బందితో మాట్లాడడం జరిగింది పిల్లలకు అందుతున్న సేవలను తెలుసుకోవడం జరిగింది.

గ్రామపంచాయతీ మొదటి విడత జరుగు ఐదు మండలాలలో మహబూబ్ నగర్ మండలం ధర్మాపూర్ గ్రామం లో బూత్ లెవెల్ ఆఫీసర్ ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలించడం జరిగింది మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగు ప్రతి గ్రామంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ సమగ్రంగా బిఎల్ ఓ వాళ్ల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ సక్రమంగా జరిగే విధంగా రేవక్షణ చేయాలని ఐదు మండలాల తహసిల్దార్లకు సూచించడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రత లక్ష్యం

**పట్టణ పారిశుధ్యానికి సహకరించాలి**
**ఎమ్మెల్యే బిఎల్ఆర్**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు ప్రధాన రహదారిపై కూరగాయల విక్రయాలను, పరిసరాలను పూర్తిగా శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదివారం పరిశీలించారు. పారిశుధ్య పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులతో, కూరగాయల మార్కెట్, రైతు బజార్ లోని రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారిపై మార్కెట్ పరిసరాలలో నిత్యం ఎంతోమంది ప్రజలు సందర్శిస్తుంటారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసి సానిటేషన్ చేయాలని అదేశించారు. అలాగే మార్కెట్ పరిసరాలలోని రహదారిపై ఆకుకూరలు విక్రయించే రైతులు చిరువ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా ప్రమాధాలు జరగకుండా రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ లైన్ దాటకుండా ఉండాలన్నారు.

## భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్నని ఘనంగా సన్మానించిన చోటా బాబా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలుగా నియమించబడిన దేవి ప్రసన్న ని సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ సేవాదళ్ చోటేబాబా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న వచ్చిన సందర్భంగా ఖమ్మం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్మానించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గౌస్ కైసర్ ముకరం రియాజ్ మజీద్ మహమూద్ సలీం జిలాని ఖదీర్ పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**అందోల్, అక్షిత న్యూస్:**

జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరి శివ శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప దేవాలయంలో ఆయన కుమారులు శివ అరుణ్, శివ కిరణ్ కన్నె స్వాముల అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో పడి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, ముదిరాజ్ నాయకులు డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, రంగం పేట కుమార్, పిరగారి భీమేశ్, డాకూరి శ్రీనివాస్, డాకూరి అశోక్, నార్సింగ్ సాయి బాబా పాల్గొన్నారు.

## రెండో విడత మండలాల్లో ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ అక్షిత ప్రతినిధి:**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ 789, ఇతర పోలింగ్ అధికారులు ఓపివో 1154లను ఆయా మండలాలకు కేటాయించినట్లు తెలిపారు. రెండో విడత మండలాలకు 1943మంది పీవో, ఓపివోలను కేటాయించగా, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మొదటి విడత, రెండో విడత మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జీపీవోల జిల్లా నూతన కార్యవర్గం

**అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాసులు,**
**కార్యదర్శిగా సురేష్ కుమార్**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**



వనపర్తి జిల్లా గ్రామ పాలన అధికారుల (జీపీవోల) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, వెంకటన్న, ప్రధాన కార్యదర్శిగా సురేష్ కుమార్, కోశాధికారిగా మల్లేష్, మహిళ అధ్యక్షురాలుగా అంజమ్మను ఎన్నుకున్నారు. జిపిఓ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కార్యవర్గ జాబితాను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమని, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జిపిఓలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ సర్పంచ్‌గా జర్నలిస్టు పుట్ట రాజుకు డిబిఎఫ్ మద్దతు



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**

రాయపోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జర్నలిస్ట్ పుట్ట రాజును గెలిపిద్దామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. ఆదివారం నాడు సర్పంచ్ అభ్యర్థి పుట్ట రాజుతో కలిసి దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు గ్రామంలో ప్రచారం నిర్వహించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టుగా ,సామాజిక కార్యకర్తగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసిన పుట్ట రాజు సర్పంచ్ గా పోటీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పుట్ట రాజు సర్పంచ్ గా గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాడని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు నేరుగా అందించడానికి నిస్వార్ధంగా, నిజాయితీగా, ఆత్మగౌరవంతో పనిచేస్తాడన్నారు. ఉన్నత చదువులు చదివి జర్నలిస్టుగా సేవలందించిన పుట్ట రాజుకు గ్రామ పరిపాలన మీద విధులు నిధుల పైన పూర్తి అవగాహన ఉంటుందన్నారు. కాబట్టి రాయపోల్ గ్రామ ప్రజలు ఆలోచించి పుట్ట రాజు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామ యువకులు లక్ష్మణ్, పర్శరాములు, విజ్ఞాన్, కరుణాకర్, కనకయ్య ,కార్తీక్, దేవరాజ్ ,సాయికుమార్, స్వామి, బాలకృష్ణ, సాయిబాబా, అక్బర్, ఇసాక్, భరత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

**అనాజ్ పూర్ సర్పంచ్‌గా నిర్మలను గెలిపించండి**

అనాజిపూర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న సోమని నిర్మల ఇస్తారి ని భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ కోరారు. ఆదివారం నాడు అనాజిపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిని కలిసి డిబిఎఫ్ తరపున మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల ద్వారా మహిళలు రాజకీయ రంగంలో ఎదగడానికి అవకాశం దొరికిందన్నారు .మహిళలు సర్పంచ్లుగా గెలిస్తే ప్రజల సమస్యల పట్ల సానుకూల ధోరణితో వ్యవహరిస్తారని వివరించారు .ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరు లు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**విద్యార్థులకు నిరంతరంగా వసతి గృహం ఏర్పాటు చేసి నిరంతర సేవలందిస్తు, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న పద్మశాలీలు**

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి**




నిజామాబాద్ జిల్లాలోని పద్మశాలి సంఘ సభ్యులు గత మూడు దశాబ్దాల క్రితం విద్యార్థుల కోసం, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక వసతి గృహం నిర్మించి, పద్మశాలి వసతి గృహంలో విద్యార్థులకు భోజనం తోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలిచిన జిల్లా పద్మశాలి సంఘ సభ్యులు అని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, టీజీఎండిసి రాష్ట్ర చైర్మన్, మాజీ ప్రభుత్వ విప్, బాల్కొండ మాజీఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కొనియాడారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని బసవ గార్డెన్లో జిల్లా పద్మశాలీల కుల పెద్దల, సంఘ సభ్యుల, పద్మశాలి యువకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ పద్మశాలీల కోరిక మేరకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, టి జీఎండిసి చైర్మన్ లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల పద్మశాలి విద్యార్థి వసతి గృహ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. జిల్లా పద్మశాలి విద్యార్థి వసతి గృహ నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పద్మశాలి విద్యార్థి వసతి గృహ నూతన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా పద్మశాలి సంఘ సభ్యులు, వర్గ సభ్యులు విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, అదేవిధంగా విద్యార్థుల భద్రత సౌకర్యాలు సైతం కల్పించాలని వారు కోరారు. వసతి గృహానికి, పద్మశాలి సంఘ భవనాలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముందుగా ప్రమాణ భక్త మార్కండేయ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి, పద్మశాలి వసతి గృహ నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించి, వారికి సన్మానించి,సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎట్టకేలకు గొలుసు కట్టు నాలకు విముక్తి కల్పించిన హైడ్రా...

**అక్షిత కథనాలకు స్పందించిన హైడ్రాకి అభినందనలు తెలిపిన ప్రజా సంఘాలు..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మదీనగూడ చందానగర్ ప్రాంతం లో ఉన్న గంగారం చెరువు పుట్టుకకు కారణం అయిన గొలుసు కట్టు నాలా కబ్జాకు గురైన విషయం స్థానికులు సంబంధిత స్థానిక అధికారులకు తెలిపినప్పటికి దానిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం తో స్థానికులు మీడియా దృష్టికి తీసుకురావడం తో ,వివిధ పత్రికల్లో ప్రచురించినప్పటికీ స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించారు. ఈ శ్రీ చైతన్య కబ్జా చేసిన నాలా విషయాన్ని పలు పత్రిక కథనాలు రాసి హైడ్రా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం తో హైడ్రా విచారణ చేపట్టి గొలుసు కట్టు నాలా అక్రమం అని తేలడం తో వెంటనే చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు ఎట్టకేలకు గొలుసు కట్టు నాలా పూర్వ స్థితికి తీసుకువస్తున్న హైడ్రా అధికారులపై స్థానికులు, ప్రజా సంక్షేమ సంఘాలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే గ్రామ అభివృద్ధి జరగలేదు

**స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణని గెలిపించండి గొల్లూరి శ్రీశైలం**

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ వార్డు సభ్యులు గొల్లూరి శ్రీశైలం మాట్లాడుతూ. నేను బలపరిచినటువంటి పాతర్ల సత్యనారాయణ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారంటూ ఎంతోమంది నాయకులను చూసాం వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే జరిగింది. గ్రామ అభివృద్ధి జరగలేదు అంటూ ఘాటుగా విమర్శలు చేస్తూ సత్యనారాయణ ని గెలిపిస్తే పశువుల దావకాన ఏర్పాటు తో పాటు హైస్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం అలాగే గ్రామంలో బస్ స్టాప్ ఏర్పాటు చేస్తాం అలాగే టాయిలెట్స్ నిర్మిస్తాం పెద్దపులినాగారం గ్రామం నుండి ఏనుగు చెరువు తండ వరకు లైటింగ్ ఏర్పాటుతోపాటు స్మశాన వాటికను ఏర్పాటు చేస్తాం. గ్రామానికి ఏవైతే రెండు తండాలు ఉన్నాయో తండాల అభివృద్ధికి మా వంతు సహాయం చేస్తాం అలాగే మహిళలకి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. ఇవన్నీ జరగాలంటే గొల్లూరి శ్రీశైలం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాతర్ల సత్యనారాయణ కి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసినప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులు అందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది.

## టిఎస్ఎపిపి పరీక్ష వాయిదా వేయాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టిఎస్ఎపిపి) పరీక్షను 14 డిసెంబర్ 2025న నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఇదే తేదీ తెలంగాణ గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికలు కూడా జరుగుతున్నాయనీ వాయిదా వేయాలని న్యాయవాది రాయారపు భాస్కర్ నాయుడు కోరారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల్లో సగం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే. అనేక సార్లు టిజిపిఎల్ఆర్బికు వినతిపత్రం సమర్పించగా, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తిక్ బెంచ్ వాటిని పరిగణలోకి తీసుకోవాలని టిజిపిఎల్ఆర్బి కు సూచించిందన్నారు.

అయితే ఇవన్నీ ఉన్న టిజిపిఎల్ఆర్బి 6 (ఈ రోజు)డిసెంబర్ 2025న, 14 డిసెంబర్ 2025నే పరీక్ష నిర్వహించేందుకు హాల్ టికెట్లను విడుదల చేసిందన్నారు. పరీక్షా కేంద్రాలు అభ్యర్థుల జిల్లా ప్రధాన కార్యాలయాల్లో కూడా లేకుండా, ఎక్కువగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉండటంతో, పరీక్ష అనంతరం గ్రామాలకు వెళ్లి ఓటు వేయడం అభ్యర్థులకు చాలా కష్టసాధ్యంగా మారిందన్నారు. పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు పేపర్లతో (ఉదయం, మధ్యాహ్నం) కొనసాగుతుందని ఈ కారణంగా అభ్యర్థులు (వాళ్ళంతా న్యాయవాదులే) తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

అదేవిధంగా మహిళా అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యేటప్పుడు కుటుంబ సభ్యులు వారిని హైదరాబాద్ కేంద్రాలకు తీసుకువచ్చే పరిస్థితి ఉందనీ దీని వలన ఆ కుటుంబ సభ్యులూ తమ ఓటు హక్కును కోల్పోతున్నారు.

అంతేకాకుండా కొంతమంది న్యాయవాదులే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీదారులుగా ఉన్నారు. ఇది కూడా వారికి తీవ్రమైన ఇబ్బందిని కలిగిస్తోందన్నారు.

ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా టీఎస్ సెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ వాయిదా వేసింది, లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా వాయిదా పడ్డ విషయం గమనించాలన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్‌కు కొండంత అండ

నిరంతర ప్రక్రియగా పథకాల అమలు

జూబ్లీహిల్స్ గెలుపును స్ఫూర్తిగా తీసుకుందాంలి

గ్రామాల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపులి

సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకుందాంలి

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ఏకగ్రీవ సర్పంచులకు సత్కారం



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లాలో కార్యకర్తల బలానికి కొదవలేదని, అయితే పార్టీని బలోపేతం చేస్తూ పూర్వ వైభవం తెద్దామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు, ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంక్షారెడ్డితో కలిసి ఆయన సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ కాగా, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రెండేళ్ల పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటికోసం ఎదురు చూడగా, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించి వారి ముఖాల్లో సంతోషం చూస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా రూ 2 లక్షల పంట రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు రూ 500 ల బోనస్, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల అమలు సాహసోపేతమని చెప్పారు. అయితే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై చైతన్యం చేయడం ద్వారా వారు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అంతంతమాత్రంగా ఉన్న కాంగ్రెస్ గెలుపును స్ఫూర్తిగా తీసుకోవాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపునిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ జిల్లా రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండగా, ఇప్పటికే పలు స్థానాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవమవడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విభేదాలను పక్కనపెట్టి సర్పంచ్ ఎన్నికలను సవాల్ గా తీసుకొని గెలిపించుకోవాలని, తద్వారా వచ్చే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో ఇచ్చిన హామీల అమలుతోపాటు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని గొప్ప పథకాల శ్రీకారం పై దృష్టి సారిస్తోందని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం కాగా, ఆదివారం రోజు గజ్వేల్ పట్టణంలో జిల్లా ఇన్చార్జ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సత్కరించారు. కాగా జగదేవపూర్ మండలం నిర్మల్ నగర్ సర్పంచి కత్తి పద్మారావు, కొండాపూర్ సర్పంచి సుప్పరి పుష్ప, పలుగుడా సర్పంచ్ కనకయ్య, వర్గల్ మండలం తునకి ముక్తా సర్పంచ్ స్వామి, కుకునూర్పల్లి మండలం పీటీ వెంకటాపూర్ సర్పంచ్ భాస్కర్ లను మంత్రి శాలువాతో సత్కరించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనపరిచిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు

**మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి:**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ సదస్సులో మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు ఎస్ నైసీ, వి మధుప్రియ, సి హెచ్ ఆమని, కే సాత్విక, శ్రేయాన్ దేవ్ నాద్, సిహెచ్ నితీష్ రెడ్డి, తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థుల విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజేందర్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అశోక్ కుటుంబానికి స్మైల్ వాకింగ్ టీం చేయూత



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన నర్సి అశోక్ కుటుంబాన్ని ప్రజ్ఞాపూర్ స్మైల్ వాకింగ్ టీం పరామర్శించి ఆర్థిక సహాయం అందించింది. అశోక్ ఆకస్మిక మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ముఖ్యంగా ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉండటం కుటుంబానికి మరింత ఆర్థిక భారం పెంచింది. ఈ నేపథ్యంలో స్మైల్ వాకింగ్ టీం సభ్యులు అశోక్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ధైర్యపరిచారు. వారి తరఫున మొత్తం ▯12,000 ఆర్థిక సహాయం అందజేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్లో ఈ సహాయం కొద్దిగా అయినా ఉపశమనం కలిగిస్తుందని టీం సభ్యులు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎప్పటికప్పుడు తోడుగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

సమాజంలో సేవాభావం పెంచడానికి ఇలాంటి సహాయక కార్యక్రమాలు ఎంతో అవసరమని స్మైల్ వాకింగ్ టీం పేర్కొంది. అశోక్ మంచి మనసున్న, సేవాభావంతో పనిచేసే వ్యక్తి కావడంతో ప్రజ్ఞాపూర్ ప్రాంత ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గౌరవం ఉండేది. ఆయన మరణం స్థానికుల హృదయాలను కలచివేసింది. టీం చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి ప్రశంసలు అందుకుంటోంది. అనారోగ్యంతో ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇలాంటి అండ చాలా పెద్ద బలమని కుటుంబ సభ్యులు తెలిపారు. సహాయం అందించిన స్మైల్ వాకింగ్ టీంకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి ఈశ్వరచారికి ఘన నివాళి

ఢిల్లీ మెడలు పంచి బీసీల హక్కులు సాధించుకుందాం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం మరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ప్రజా రౌండ్ టేబుల్ సమావేశం హనంకొండలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది.

సాయిశ్వర చారి చిత్రపటానికి ప్రొఫెసర్ వెంకటనారాయణ, డా, తిరునహరి శేషు, సారంగపాణి, సుధీర్ , మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్,,తాడిశెట్టి క్రాంతికుమార్ ,,గొల్లపల్లి వీరస్వామి, బుసిగొండ ఓంకార్, బీసీ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బుట్టి శ్యామ్,వివేక్, వేణుమాధవ్, సుధీర్, రామారావు, సంపత్ పటేల్ , రామారావు, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు పానుగంటి శ్రీధర్, మైనార్టీ నాయకులు నయీమ్, అంజద్ మీర్జా , కత్తరశాల దామోదర్, ప్రొఫెసర్ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్ ప్రొఫెసర్ రాములు, మల్లేశం, తదితరులు సాయి ఈశ్వర చారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తులో బీసీలకు రాజ్యాధికారం సాధించి వారికి నివాళులర్పిస్తామని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి బీసీకి ఓటు వేసి అత్యధిక స్థానాలు సాధించి సాయి ఈశ్వర చారి కి ఆ గెలుపును నివాళులుగా ఇద్దామని తీర్మానించారు,

పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ బిల్లును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రైవేట్ బిల్లునున్న ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను సాధించాలని రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్ తొమ్మిదిలో అమర్చి రాజ్యాంగబద్ధంగా బీసీలకు హక్కులను సాధించే విధంగా పోరాటం ముందుకు సాగాలని త్వరలో 500 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని సభ ఉమ్మడిగా ప్రతిపాదించింది.

వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ ఎంపీలను మంత్రులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను రాజీనామా చేసి ప్రత్యక్ష బీసీ ఉద్యమాలకు వచ్చి బీసీ హక్కులను సాధించాలని డిమాండ్ చేశారు.

అందరూ కలిసికట్టుగా ఉంటేనే బీసీ ఉద్యమం ముందుకు సాగుతుందని మనం కోరుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని పలువురు మేధావుల అభిప్రాయపడ్డారు పార్టీ విధివిధానాలు ఏది ఉన్నప్పటికీ కూడా తాను బీసీల కోసం ముందు ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ చెప్పడం జరిగింది, మేధావులు త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణతో ఢిల్లీ మెడలలు వంచి బీసీలకు రావాల్సినటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.

త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిద్దామని పిలిపించాను ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవి కుమార్, నలుబోల సంజయ్, వివైఏ జిల్లా అధ్యక్షుడు నారాయణగిరి రాజు, కేడల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన రామమ్మపేట

శాలువాలతో సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రామమ్మపేట గ్రామ సర్పంచ్ ఏకగ్రీవమయింది. గ్రామానికి చెందిన పద్మమ్మ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవమయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఏకగ్రీవ సర్పంచి పద్మమ్మను శాలువాలతో సన్మానించి అభినందించారు. రామమ్మపేట గ్రామం ఏకగ్రీవమైనందున తన ఎస్ డిఎఫ్ నిధుల నుంచి రూ. 20 లక్షలను ఇస్తానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామమ్మపేట గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, మధు, నాగేంద్రం, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, భాస్కర్ తోపాటు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేవాజీ కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీ లో ఇటీవల అకాల మరణం చెందిన కీ.శే. ఆర్.ఎస్.ఎస్ జేష్ఠ కార్యకర్త రేవాజీ రేవా కోటేశ్వరరావు చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, వరంగల్ జిల్లాలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తొలి తరం స్వయం సేవక్ అయిన రేవాజీ లేరనే వార్త చాల బాధించింది. సంఘ్ విస్తరణ కోసం గత 65 సంవత్సరాలుగా ఎనలేని కృషి చేసారనీ. స్థానిక మహబూబియా హైస్కూల్లో హిందీ పండిట్ గా పనిచేస్తూ వరంగల్ డాక్టర్స్ కాలనీలో స్థిరపడ్డారమీ. మొదట్లో సూర్యాపేటలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహ గా, బౌద్ధిక్ ప్రముఖ్ గా, విభాగ్ కార్యవాహగా, విభాగ్ సంఘచాలక్ గా, ప్రాంత సహ కార్యవాహగా, ప్రాంత కార్యకారిణి సభ్యులుగా పనిచేశారు. ప్రతి శనివారం సాయంత్రం పాఠశాల నుండి నేరుగా గ్రామాలకు పర్యటనకు వెళ్లి అక్కడి శాఖల్లో పాల్గొని తిరిగి సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చేవారు. 1975లో ఇందిర ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆయన వరంగల్ జిల్లాలో అజ్ఞాతంలో ఉండి పలు ఉద్యమాలను నిర్వహించారనీ. అదేవిధంగా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో జరిగిన రామ జన్మభూమి ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ స్థానిక బిజెపి కార్యకర్తలు నాయకులు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.

## గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో గోపినగర్ జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు బజార్ఘట్ రమేష్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంను అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు. రిజర్వేషన్లు కల్పించటంతో చాలా మంది విద్యా, రాజకీయాలు, వైద్యరంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. భవనంను అన్ని వర్గాల ప్రజల అధికార సమావేశాలకు, అభివృద్ధికి అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ కిట్స్ ను బహుమానంగా ప్రకటించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమీషనర్ కోలా ప్రసాద్ , హైకోర్టు అడ్వకేట్ రాజేశ్వర్ రావు, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, మాలాద్రి లు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన పుట్టుక నుండి మరణం వరకూ సమాజం లో ఉన్న అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే పనిచేశారు అంటూ స్ఫూర్తివంతమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన చైతన్య ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ , జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, అడ్వైసర్ డాక్టర్. ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ రంగుల ప్రవీణ్, ట్రెజరర్ సందీప్ , వైస్ ప్రెసిడెంట్ పీ. ఆనంద్, జాయింట్ సెక్రెటరీ, పీ. ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్, సలహాదారులు వెంకటేష్ , నర్సింహా, తుకారాం, దస్తగిర్, ఎజాస్, యేసు, రాములు, దేవ ప్రసాద్, గండయ్య, ఎర్రోళ్ల నర్సింహ, ఎర్రోళ్ల ఆనంద్ , తలారి నర్సింలు , అరుణ్ రాజ్ కొండేటి ,జనచైతన్య అసోసియేషన్ మహిళా సభ్యురాళ్ళు , స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర్ చారికి ఖమ్మంలో ఘన నివాళులు

తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంలో విఫలమై నా బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకత్వం విఫలమైందని నా బీసీ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం జరిగిందని ఆవేదనతో కలత చెందిన ఈశ్వర చారి ఆత్మహత్య ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు నివాళిగా తెలంగాణ బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం నుండి మయూరి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ ఉద్యమ నాయకులు డాక్టర్ కేవి కృష్ణారావు మేకల సుగుణ రావు పిండిపోలు రామ్మూర్తి బిసి జేఏసీ బత్తిని మధు గౌడ్ నరేందర్ విద్యావంతుల వేదిక విజయ్ తెలంగాణ పీపుల్స్ జేఏసీ కాకి భాస్కర్ స్పర్శ అధ్యయన వేదిక బెజ్జంకి ప్రభాకర చారి టీఎన్జీవో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు ఎలమందల జగదీష్ విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు వసంత బాబు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు బచ్చుల పద్మాచారి బద్రు నాయక్ నంగారా బేరి రాష్ట్ర నాయకులు దాసరి శ్రీనివాస్ మాల మహానాడు పాపారావు చారి కొరివి ధనలక్ష్మి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు పోతురాజు రమాదేవి నాగేశ్వరరావు యాదవ్ పుల్లయ్య చారి రమేష్ యాదవ్ అనిల్ యాదవ్, చిన్నోజి పుల్లయ్య చారి మోతుకూరి వెంకటాచారి నరేష్ చారి దరిపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. పూలే విగ్రహం దగ్గర అమరుడు సాయి విశ్వనాచారి మృతికి సంతాపాన్ని ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈశ్వర చారి స్ఫూర్తి తోటి మరో ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. 42% బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో యువ నిరాకరించిన కాంగ్రెస్ బిజెపి పార్టీల అవకాశవాద వైఖరికి నిరసనగా ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ బిజెపి పార్టీలు స్పందించి న్యాయబద్ధంగా ఆలోచన చేసి ఇప్పుడు జరుగుతున్నటువంటి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టే బిల్లును ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## రాయపోల్ సర్పంచ్ గా గెలిపించండి అభివృది చేస్తా

మాసాన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి రాజు



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ గ్రామ ప్రజలు ఆదరించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మాసాన్ పల్లి రాజు అన్నారు. ఆదివారం మండలకేంద్రం రాయపోల్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు తనకు సహాయ, సహకారాలు అందించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నా రు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని రాయ పోల్ గ్రామ ప్రజలు అందరూ తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## సమస్యల వలయంలో భీంగల్ పోస్టాఫీస్




**భీంగల్, అక్షిత న్యూస్ :**

గత కొన్ని నెలల ముందు భీంగల్ కి పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ సాంక్షన్ అవ్వడం జరిగింది.. కొందరు నాయకుల వల్ల ఆ పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ అనేది కొందరు నాయకుల వల్ల ఇప్పటివరకు స్టార్ట్ కాలేదు... అటు సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ వాళ్ళు కానీ, ఇటు భారతీయ జనత పార్టీ వాళ్ళు పట్టించుకున్న కొందరి నాయకుల వాళ్ళ ఇంకా పట్టాలు ఎక్కలేదు. అధికారులు ల్యాండ్ లొకేట్ చేయక నిధులు కాన్సల్ అయ్యే పరిస్థితి వచ్చింది. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తుతున్నట్టు కళ్ళు మూసుకొని ఉన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి అధికారులు ల్యాండ్ లొకేట్ చేసి వెంటనే పని స్టార్ట్ చేయాలనీ స్థానికులు కోరుతున్నారు..

## నేలకొండపల్లి పంచాయతీలో శీలం వెంకటలక్ష్మి జోరుగా ప్రచారం

శీలం వెంకటలక్ష్మి గెలుపు...

నేలకొండపల్లి అభివృద్ధికి మలుపు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామపంచాయతీ లో సిపిఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శీలం వెంకటలక్ష్మి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథాన్ని ప్రారంభించారు. శీలం వెంకటలక్ష్మి గెలుపు నేలకొండపల్లి అభివృద్ధికి నినాదాలతో అనుచరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073